నవతెలంగాణ
నల్లగొండ
1
ఆదివారం | అక్టోబర్15, 2023 | www.navatelangana.com

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఉల్లంఘనకు పాల్పడే నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదని సాగర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కే.బీసన్న అన్నారు. మండలంలోని నాయకుని తండా గ్రామంలో శుక్రవారం రాత్రి ఎన్నికల నియమావళి పై ఆయన స్థానిక ఎస్ఐ వీ.సురేష్‌తో కలిసి గ్రామస్తులకు, ఓటర్లకు ఎన్నికల నియమావళిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ఎటువంటి కవ్వింపు చర్యలకు దిగరాదన్నారు. అల్లర్లను ప్రోత్సహించరాదని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరావత్ కొండ నాయక్, హతిరాం నాయక్,ముని నాయక్, బిచ్చా నాయక్, రతన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పిడికెడు మట్టి నవల ఆవిష్కరణ సభ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బండారు శంకర్ రచించిన 'పిడికెడు మట్టి నవల' ఆవిష్కరణ సభ స్థానిక చిన వెంకట్‌రెడ్డి మినీ ఫంక్షన్ హాల్‌లో నేడు ఉదయం 10 గంటలకు ఉంటుందని సృజన సాహితీ అధ్యక్ష, కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్, సాగర్ల సత్తయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రసిద్ధ నవలా సాహితీవేత్త డాక్టర్ అంపశయ్య నవీన్ గ్రంథాన్ని ఆవిష్కరించనున్నారని తెలిపారు. డాక్టర్ బెల్లి యాదయ్య అధ్యక్షతన జరిగే ఈ సభలో మహాకవి బిరుదాంకితులు గింజల నర్సింహారెడ్డి, డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ జీవకవి మునాసు వెంకట్, డాక్టర్ కదిరె కృష్ణ, ప్రముఖ కార్టూనిస్టు పామర్తి శంకర్, తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, సినీ గేయ రచయిత బండారు దానయ్య తదితరులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ సభకు కవులు, సాహితీవేత్తలు, సాహితీ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణం

నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ పాల్వాయి రవి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని ఇది కచ్చితంగా ప్రభుత్వ హత్యేనని నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ పాల్వాయి రవి ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియమాకం అనే ప్రధాన ఆకాంక్షతో సుమారు 1200 మంది బలిదానాలు, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డాక నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతారని ఆశిస్తే చీకట్లే మిగులుతున్నాయి అన్నారు. స్వరాష్టం ఏర్పడిన తర్వాత కుటుంబ పాలన కొనసాగిస్తూ నిరుద్యోగుల బతుకులలో నిరాశే మిగిల్చారని, బిస్వాల్ కమిటీ మేరకు సుమారు రెండు లక్షల పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ కేవలం 10 సంవత్సరాల్లో 40 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని విమర్శించారు. విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, నిరుద్యోగ జేఏసీ కొట్లాడితే నోటిఫికేషన్ వేయడం, ప్రభుత్వమే కోర్టు చుట్టూ తిప్పటం నోటిఫికేషన్ రద్దు చేయడం పరిపాటిగా మారిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండి వలస వచ్చి ఎన్నో సంవత్సరాలు కష్టపడి ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తే గ్రూప్ వన్ రెండుసార్లు రద్దు చేయడం, గ్రూప్ 2 రద్దు చేయడం, ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లాకు చెందిన ప్రవళిక అనే నిరుద్యోగి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం ప్రభుత్వం ఇప్పటికైనా నిరుద్యోగుల బాధను అర్థం చేసుకొని ఉద్యోగాల భర్తీ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఎవరు ఆత్మహత్యకు పాల్పడవద్దని, బ్రతికి కొట్లాడి ఓటు అనే ఆయుధంతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ సభ్యులు కవిత, శృతి, కిరణ్, ఝాన్సీ, రాము, గొబ్బిళ్ళ అనిల్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి డిసెంబర్ 5 వరకు ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల షెడ్యూల్ జారీ చేసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున సోమవారం నిర్వహించనున్న ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 5 వరకు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజా వాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

పోటీ చేసే అభ్యర్థులు జిల్లా ఏర్పాటుపై స్పష్టమైన హామీివ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇవ్వాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రాజు, దశరథ్ నాయక్, కోలా సైదులు, మారం శ్రీనివాస్ కోరారు. శనివారం విలేఖర్లతో మాట్లాడుతూ మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్ నియోజకర్గంలో పోటీ చేయనున్న అభ్యర్థులు ఆయా నియోజకర్గాల్లో ప్రజలు కోరుకుంటున్న జిల్లా ఏర్పాటుపై స్పష్టత ఇవ్వల్సివుందన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు నుండి మిర్యాలగూడను జిల్లాగా చేయలేదనే భావన ప్రజల్లో ఉందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో జిల్లా ఏర్పాటు విషయమై ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ(ఎం), సీపీఐ, టీడీపీ, బీఎస్పీల నుండి పోటీ చేయబోతున్న అభ్యర్థులు తాము గెలిస్తే వెంటేనే కొత్తగా ఏర్పడే ప్రభుత్వంపై ఒత్తిడి జిల్లా ఏర్పాటు చేయిస్తామని హామీ ఇవ్వాలన్నారు. లేని పక్షంలో జిల్లా సాధన సమితి తరుపున పై మూడు నియోజకవర్గాలలో వంద మందితో నామినేషన్ వేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సాధన సమితి నాయకులు జయరాజు, నాగేష్, దుర్గయ్య అంజయ్య, సైదానాయక్, శ్రీనివాస్, సైదులు, నీలా మోహన్‌రావు, ప్రసాద్‌రావు తదితులు పాల్గొన్నారు.

వ్యాపారుల సంక్షేమానికి కృషి చేయాలని వినతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి పట్టణంలో ఉన్న వ్యాపారుల సంక్షేమానికి కృషి, చేస్తూ అన్య రాష్ట్రాల వ్యాపారులకు నార్కట్ పల్లి పట్టణంలో అనుమతులు ఇవ్వొద్దని కోరుతూ నార్కట్‌పల్లి పట్టణ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నకరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు బోడ వెంకన్నగౌడ్ మాట్లాడుతూ అన్య రాష్ట్రాల నుంచి నార్కట్‌పల్లి పట్టణంలోకి వలస వచ్చి ఇక్కడ జరుగుతున్న వ్యాపారాలను గమనించి ఇక్కడి ప్రజలను మోసం చేయడానికి, ప్రస్తుత వ్యాపారాలను దెబ్బతీసే విధంగా. పట్టణంలో ఖాళీగా ఉన్న దుకాణ సముదాయాలను అత్యధిక అద్దె చెల్లిస్తామని, ఒకేసారి ఐదు లక్షల వరకు డిపాజిట్ చేస్తామని యజమానులకు నమ్మబలికి, వ్యాపార కాంప్లెక్స్ షాపులను అద్దెకు తీసుకుంటున్నారు. అలా తీసుకొని నాసిరకం వస్తువులను అందుబాటులోకి తెచ్చి, తక్కువ ధరకు ఇస్తామంటూ వినియోగదారులను మోసం చేస్తున్నారన్నారు. అనుమతులు ఇవ్వద్దని పట్టణంలో ఉన్న అందరు వ్యాపారస్తులు ఏకగ్రీవ తీర్మానము చేసినట్లు పేర్కొన్నారు. కావున ఈ తీర్మానానికి బలం చేకూరుస్తూ పట్టణంలో ఇతర రాష్ట్రాల వారికి అనుమతులు ఇవ్వవద్దని కోరారు. వ్యాపార సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాపార అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొప్పు అంజన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బోయపల్లి శ్రవణ్‌గౌడ్, పసునూరిశివరాం గుప్త, పల్లెర్ల నాగరాజు, సహాయ కార్యదర్శి రమేష్ రెడ్డి, కన్నెబోయిన లింగస్వామి, చొల్లేటి శ్రీనివాస్‌చారి, నల్లగొండ రాంబాబు, కానుకృతి శ్రీనివాస్, కోశాధికారి కనకారావు, గుంటూజు రమేష్‌చారి, బోల్లం సంతోష్, సహాయ కార్యదర్శి, అందోజు మహేంద్ర చారి, పల్లెర్ల సత్యనారాయణ షణ్ముఖచారి, తండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



బుద్ధవనంలో ధమ్మ దీక్షా దినోత్సవం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్‌లోని బుద్ద వనంలో శనివారం ధమ్మ దీక్షా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్టు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య అన్నారు. అనంతరం మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించిన అక్టోబర్ 14న బౌద్ధులు ధమ్మా దీక్ష దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా నాగపూర్ నాగలోక బుద్ధ విహారిలో నాగార్జున ఇనిస్టిట్యూట్ అధ్యక్షులు లోకమిత్ర, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ఆచార్య లింబాద్రి పాల్గొన్నారు. సికింద్రాబాద్‌కు చెందిన బౌద్ధ భిక్షువు సంఘపాల బౌద్ధ ధమ్మ విశిష్టతపై ప్రసంగించారు. అనంతరం లోకమిత్ర మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలకు రూపుమాపడానికి బుద్ధుని బోధనలు శరణ్యమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడా బుద్ధుని మార్గాన్ని అనుసరించి ఐదు లక్షల మందితో బౌద్ధాన్ని స్వీకరించారని, సమాజంలో ఇప్పటికీ కొనసాగుతున్న అసమానతలను తొలగించి సమ సమాజాన్ని స్థాపించడానికి కృషి చేశారన్నారు. అనంతరం బుధవారం ఓఎస్‌డీ సుదన్‌రెడ్డి ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, న్యూజిలాండ్ నుండి వచ్చిన బౌద్ధ అభిమాని శ్రీధర్, నలగొండ నుంచి వచ్చిన గోనారెడ్డి, బెల్లి యాదవ్, బుద్ధవనం అధికారి శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామరాజు యాదవ్‌ను సస్పెండ్ చేస్తున్నాం

• జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటమే కాకుండా బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ అభ్యర్థిని ప్రకటించిన అనంతరం కూడా అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ సమావేశాలు నిర్వహిస్తున నల్లగొండ పట్టణ 8 వ వార్డ్ కౌన్సిలర్ పిల్లి రామరాజును బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. రామరాజు ఏర్పాటు చేసే సమావేశాలు కానీ, ఇతర రాజకీయ సంబంధ కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అతని సమావేశంలో పాల్గొనకూడదని, సమావేశాలకు వెళ్లిన వారిని పార్టీ వ్యతిరేకులుగా భావించి పార్టీ నుండి సస్పెండ్ చేయబడతారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, చాడ కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశాల మేరకు నడుచుకుంటా

• నన్ను సస్పెండ్ చేయడానికి వారెవరు..?

• బీఆర్ఎస్ అసమ్మతినేత పిల్లి రామరాజు యాదవ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మొదటి నుంచి పార్టీలో పనిచేస్తున్న వ్యక్తిని.. కేసీఆర్ నాయకత్వం బలపడి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని కోరుకునే వ్యక్తిని.. ఇన్ని సంవత్సరాలలో ఏనాడు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదు.. నన్ను సస్పెండ్ చేయడానికి వారెవరు? అని బీఆర్ఎస్ అసమ్మతి నేత పిల్లి రామరాజు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను సస్పెండ్ చేస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు పేర్కొనడంతో ఆయన శనివారం నవతెలంగాణతో మాట్లాడారు. నల్లగొండ నియోజకవర్గం బీఆర్ఎస్ నేతల తీరు విడ్డూరంగా ఉందన్నారు. బంధువులు ఉండి ఫంక్షన్లు చేసిన వెళ్లొద్దని, మంచి చెడులు జరిగిన పోవద్దనే కాడికి దిగజారి పోయారని విమర్శించారు. వాళ్లేదో కార్యకర్తలను సాధి పెడుతున్నట్లు మాట్లాడుతున్నారు. నేను ఆల్రెడీ పోటీ చేస్తున్నా. వీళ్లంతా కావాలనే నాపై కుట్ర చేస్తున్నారు. ఇవాళ రాష్ట్రంలో ఎక్కడ సస్పెన్షన్ ఉంది? ఎవరు చేయాలి? జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డికి ఆ రైట్ ఉందా? అని ప్రశ్నించారు. ఏదైనా నిర్ణయం తీసుకుంటే పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోవాలి తప్ప వీరంతా ఎవరని మండిపడ్డారు. రామరాజు గెలుస్తున్నాడని భయం చొరబడి రామరాజు వెంట ఎవరు పోవద్దని హుకుం జారీ చేస్తున్నారు. కానీ ఎన్ని కుట్రలు చేసినా కూడా జరగాల్సింది జరుగుతుందని, నిశ్శబ్ద విప్లవం పార్టీలో నడుస్తూనే ఉందన్నారు. ఉద్యమంలో పాల్గొనని నాయకుడు, ఐదు సంవత్సరాలు అధికారాని అనుభవించి ఇవ్వాళ దళిత బంధు, బీసీ బందు ఇస్తానని చెప్పి మభ్యపెడుతున్నాడు తప్ప వేరేది ఏం లేదన్నారు. కేసీఆర్ నాయకత్వం బలపడాలని వేల సంఖ్యలో వాల్ రైటింగ్‌లు రాయించానని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించానని, ఖమ్మం సభకు బస్సులను పెట్టి వేల మందిని తీసుకువెళ్లానని తెలిపారు. ఇవ్వాళ నన్ను సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్న నాయకులు ఎవరు కూడా పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారు కాదని, పార్టీ పైసలు ఇస్తే జేబుల్లో పెట్టుకుంటున వారని విమర్శించారు. ఎమ్మెల్యే వేలకోట్ల రూపాయలను సంపాదించుకొని నియోజకవర్గంలో ఏ ఒక్క కార్యకర్తను బాగుపరచలేదని ఆరోపించారు. నువ్వు గెలుస్తున్నప్పుడు నా గురించి నీకు ఎందుకు అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకుల్లో కూడా ఒకాయన ఇన్ని రోజులు దూరంగానే ఉన్నాడని, అతన్ని ఎందుకు సస్పెండ్ చేయలేదో చెప్పాలన్నారు. నేడు వారంతా ఒక్కటై బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు వారి కళ్ళకు కనబడటం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సస్పెండ్ చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా నల్లగొండ జిల్లాలో కేవలం పిల్లి రామరాజు యాదవ్ ఒక్కడే కనబడ్డారా అన్నారు.

'నిరంతరాయంగా నీటిని విడుదల చేయాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ



నిరంతరాయంగా నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ కోరారు. శనివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత వానకాలం సీజన్‌లో వర్షాలు సరిగా పడకపోవడంతో సాగర్ డ్యామ్ నిండలేదని తెలిపారు. సాగునీరు రాదనే ఉద్దేశంతో రైతులు బోర్లు, బావుల కింద పంటలు సాగు చేసుకున్నారని తెలిపారు. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని సాగర్ ప్రాజెక్టులో నీరు లేకపోయినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎడమకాల్వకు నీటి విడుదల చేశారని గుర్తు చేశారు. కేవలం 10 రోజులపాటు నీటి విడుదల చేయడం వల్ల మేజర్ పరిధిలోని చివరి భూములకు నీరు అందకుండా పోతుందని తెలిపారు. చివరి భూములకు కూడా నీరు అందే విధంగా ఉండాలంటే నిరంతరాయంగా 20 రోజులపాటు నీటిని విడుదల చేయాలని కోరారు. ఈ విషయంపై ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు తెలిపారు. రైతుల పట్ల తెలంగాణ సానుకూలంగా స్పందిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సైదిరెడ్డి, గోవిందరెడ్డి, మన్నెం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పేదరిక నిర్మూలనే లక్ష్యం'



నవతెలంగాణ-కట్టంగూర్

పేదరిక నిర్మూలన తమ సంస్థ లక్ష్యమని మదర్ తెరిసా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఫౌండర్ డైరెక్టర్ పోలిశెట్టి జూలియస్ అన్నారు. శనివారం మండలంలోని ఎర్రసానిగూడెం గ్రామ పరిధిలోని జీవనజ్యోతి విత్తన శుద్ధి కర్మాగారంలో నిర్వహించిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో పేదరిక నిర్మూలన కోసం తమ సంస్థ పదేళ్లుగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, అందులో భాగంగా ఈ ప్రాంతంలో విత్తన శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేసి రైతులకు తక్కువ ధరకే నాణ్యమైన విత్తనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. తన సంస్థలో 4,000 మందిపైగా మహిళ రైతులు సభ్యులుగా ఉన్నారని వారికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద శేఖర్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు ఎం.జోసెఫ్, విక్రమ్ సాగర్, రాజు కిషోర్, నాగమణి, అనిత, కుశలవరెడ్డి పాల్గొన్నారు.

పూలను పూజించే పండుగ బతుకమ్మ



మునుగోడు

నవతెలంగాణ-మునుగోడు

తెలంగాణ రాష్ట్రంలో పూలను పూజించే అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న అన్నారు. శనివారం ఎంగిలిపువ్వు బతుకమ్మ సందర్భంగా ఆయన నివాసంలో ఐదు ఫీట్ల ఎత్తులో తంగడిపూలు,



చండూరు

జిల్లెడు పూలు, బంతిపూలతో భారీ ఎత్తున బతుకమ్మని పేర్చారు. మార్కండేయ ఆలయంలో మహిళలు బతుకమ్మ ఆటపాటలతో బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మునుగోడు గ్రామ ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.


నల్లగొండ కలెక్టరేట్ : ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ వేడుకలను శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణి కంచర్ల రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు, కోలాటాలతో కోలాహలంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలే శరణ్యరెడ్డి, సింగం లక్ష్మీ, ఏచూరి శైలజ, మామిడి పద్మ, యాట జయప్రద, దుబ్బ రూప, రావుల రేణుక, కవిత, సరోజ, లక్ష్మీ మానస, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో శనివారం ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. బతుకమ్మ పండుగ సంబరాలను తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగను నిర్వహించడం ఆనవాయితీ. పలు రకాల పూలతో బతుకమ్మను పేర్చి అందంగా అలంకరించి వాటి చుట్టూ తిరుగుతూ మహిళలు, యువతులు, విద్యార్థినులు బతుకమ్మ పాటలతో ఆడుతూ పాడుతూ ఆనంద ఉత్సాహంతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ సంబరాల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

చండూరు : చండూరు మున్సిపల్ కేంద్రంలో శనివారం ఎంగిలి పువ్వు బతుకమ్మను మహిళలు తీరొక్క పూలతో రంగు రంగురు పూలతో, చిన్నారులు, ఆటపాటలతో ఘనంగా ఆడారు. స్థానిక సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం, ప్రముఖ దేవాలయం వంద బతుకమ్మను ఆడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు, కోడి వెంకన్న, చిలుకూరి రాధిక శ్రీనివాస్, మంచుకొండ కీర్తి సంజయ్, గుంటి వెంకటేశం, అనపర్తి శేఖర్ కొండ్రెడ్డి యాదయ్య వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్



నల్లగొండ కలెక్టరేట్

ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

• నిరుద్యోగులపై లాఠిచార్జి హేయమైన చర్య

• ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, శంకర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నిరుద్యోగ విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని నిరుద్యోగులపై లాఠీచార్జీ హేయమైన చర్య మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని, విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రూపు-2 పరీక్ష వాయిదా పడిందని మనస్థాపానికి గురై హైదరాబాద్ అశోక్ నగర్‌లోని ప్రయివేట్ హస్టల్‌లో ఆత్మహత్య చేసుకోని చనిపోయిన నిరుద్యోగ విద్యార్థినీ ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనన పేర్కొన్నారు. రాష్ట్రంలో గత సంవత్సరం కాలంలో ఇది 8వ నిరుద్యోగ ఆత్మహత్య అని రాష్ట్రంలో టీఎస్‌పీఎస్సీ పరీక్ష నిర్వహణలో లోపాయభూష్టంగా ఉందని, పరీక్షలను పారదర్శకంగా నిర్వహించకపోవడం, సమయాన్ని పోడిగించడం వంటి కారణాల వల్ల తీవ్రమైన మనస్థాపానికి గురైన విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆవేదన తెలిపారు. అధికారం కోసం ఇస్తున్న ప్రాధాన్యత కనీసం విద్యార్థి, నిరుద్యోగులకు భరోసా కల్పించడం లేదని, పోన్నాల ఇంటికెళ్లిన కేటీఆర్, విద్యార్థి మరణిస్తే కనీసం వారి కుటుంబానికి భరోసా ఇచ్చే సమయం లేదా అని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని, నిరుద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు. నిరుద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ నిలుస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

'చివరి పంటలకు సాగు నీరందించాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాల్వ చివరి భూములకు సాగు నిరందించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ములకల కాలువ మేజర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడమ కాలుకు నీటిని విడుదల చేసినప్పటికీ చివరి భూములకు నీళ్ల అందడం లేదన్నారు. త్వరగా నీటిని విడుదల ఆపడం వల్ల పంట పొలాలకు సాగు నీరందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ చివరి భూములకు మీరు అందే విధంగా నిరంతరంగా 20 రోజులపాటు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, దామరచర్ల మండల నాయకులు కందుల నరసింహారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

108లోనే ప్రసవం

• పురుడు పోసిన సిబ్బంది

• తల్లీ బిడ్డలు క్షేమం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రసవ వేదనతో ఉన్న మహిళను పురుడు కోసం...అత్యవసర విభాగంలో పనిచేస్తున్న 108 అంబులెన్స్‌లో తరలిస్తుండగా భరించలేని నొప్పులతో బాధపడుతున్న ఆ మహిళ ప్రసవ వేదన చూడలేక సిబ్బంది సమయస్ఫూర్తి చూపారు. అంబులెన్స్ ఆస్పత్రిగా మారింది...సిబ్బంది వైద్యులు (మంత్రసాని)గా మారి ప్రసవ వేదన పడుతున్న ఆ మహిళకు పురుడు పోశారు. పండంటి బిడ్డకు ఆ తల్లి జన్మనిచ్చింది. ఆరోగ్యంగా ఉన్న తల్లీ బిడ్డలను క్షేమంగా ఆస్పత్రికి చేర్చారు 108సిబ్బంది. వారి సమయస్ఫూర్తికి, వైద్య విధానానికి సంతోషపడిన గర్భిణీ బంధువులు 108 సిబ్బందికి అభినందనలు తెలిపిన సంఘటన శుక్రవారం రాత్రి మిర్యాలగూడలో చోటుచేసుకుంది. దామరచర్ల మండలం కేసీఆర్ తండాకు చెందిన బానోతు సునీత రెండో కాన్పు కోసం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి వచ్చింది. తెల్ల రక్త కణాలు ఎక్కువగా ఉన్నాయని, కాన్పు చేసి రిస్కు పడేందుకు ఇష్టపడని వైద్యులు ఆమెని జిల్లా కేంద్రఆస్పత్రికి తీసుకుపోవాలని చెప్పడం తో 108 అంబులెన్స్‌లో నల్లగొండ వెళుతుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు ఎక్కువగావటంతో, సమయస్ఫూర్తితో వ్యవహరించిన 108 పైలెట్ వెంకటేశ్వర్లు వాహనాన్ని రోడ్డు పక్కన నిలుపగా ఈఎమ్ టీ స్వప్న గర్భిణి వెంట ఉన్న బంధువుల సాయంతో అంబులెన్స్‌లోనే పురుడు పోయడంతో, సునీత బిడ్డకు జన్మనిచ్చింది. వారిని మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు అదే వాహనంలో నల్గొండ ఆస్పత్రికి తరలించారు. 108 సిబ్బంది తీరు పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. గతంలో కూడా స్వప్న పలువురికి అంబులెన్స్‌లోనే పురుడు పోసి అందరి మన్ననలు పొందుతున్నారు.

ప్రతి ఒక్కరూ విద్యావంతులైనప్పుడే సమాజాభివృద్ధి

నవతెలంగాణ-వేములపల్లి

ప్రతి ఒక్కరూ విద్యావంతులైనప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని స్వచ్ఛ హృదయ సేవా వికాస సంస్థ జిల్లా కోఆర్డినేటర్ జాన్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని రావులపెంట గ్రామంలో వయోజన విద్య కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా సంస్థల ద్వారా ప్రతి ఒక్కరికి విద్యా అందించాలన్నది సంస్థ ఫౌండర్ కమలా చిరంజీవి లక్ష్యమన్నారు. అనంతరం పలకలు పుస్తకాలు, పండ్ల చెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ శీలం శ్రీనివాస్, ఎస్కోల్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మర్రి రాజరత్నం, సూరి, జాన్సన్, మర్రి ఆనందం, ప్రసన్న కుమార్, నితిన్ కుమార్, మేల లచ్చయ్య, తరి పుల్లయ్య, ఇంద్రపల్లి సైదులు, బతకూరు సైదులు, అవురేండ్ల సైదులు, సైదమ్మ లక్ష్మమ్మ కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లీగల్ సెల్ అడ్‌హక్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ లీగల్ సెల్ నూతన అడహాక్ కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లాకు నూతన కన్వీనర్‌గా ఎన్నికైన నేతి రఘుపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కో కన్వీనర్లుగా నాగారం అంజయ్య (భువనగిరి), గోంద్ర్యాల అశోక్ (సూర్యాపేట), ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా జక్కుల నాగేశ్వర్ రావు (హుజూర్‌నగర్), చింతకుంట్ల రాంరెడ్డి (కోదాడ), జిలకర చంద్రమౌళి (తుంగతుర్తి), జె.వెంకటేశ్వర్లు యాదవ్ (సూర్యాపేట), జీ.జవహర్‌లాల్ (నల్లగొండ), కే.శ్రీనివాస్‌రెడ్డి (మిర్యాలగూడ), ఉమామహేశ్వర్ (దేవరకొండ), జీ.అంజనేయులు (దేవరకొండ), నోముల గోవిందరాజులు, వీరాస్వామి, రవీందర్‌రెడ్డి (ఆలేరు), శ్రీనివాస్‌గౌడ్ (చౌటుప్పల్), శోభన్‌బాబు (రమన్నా పేట), కేశవరెడ్డి (యాదాద్రి భువనగిరి) ఎన్నుకున్నట్లు తెలిపారు.

నగదు పట్టివేత

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పెద్దవూర సరిహద్దులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద శనివారం నిర్వహించిన వాహనాల తనిఖీలో రూ.2.84 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఓ వాహనాన్ని చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీ చేశారు. అందులో రూ.2.84 లక్షల నగదు ఉండగా ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా రూ.50 వేలకు మించి నగదు తరలించవద్దని, అంతకంటే ఎక్కవ తీసుకువెళ్లాలంటే తప్పనిసరిగా సంబంధిత ఆధారాలు చూపాలని సూచించారు.

మద్యం పట్టివేత

నవతెలంగాణ-చండూర్

అక్రమంగా నిల్వ ఉన్న మద్యం పట్టుబడిన సంఘటన శనివారం చండూర్ మున్సిపల్ కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై సురేష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం స్థానిక వరుణ్ తేజ్ కూల్ డ్రింక్ షాప్‌లో అన్నేపురి పద్మ ఎలెక్షన్ కోడ్‌ను ఉల్లంగించి బెల్ట్ షాప్ నడిపిస్తుండగా 5.19 లీటర్‌ల మద్యం పట్టుకున్నారు. అలాగే కోటాయి గూడెం గ్రామంలో సింగిరికొండ సుజాత ఎలెక్షన్ కోడ్‌ను ఉల్లంగించి బెల్ట్ షాప్ నడిపిస్తుండగా 8.16 లీటర్‌ల మద్యం పట్టుబడి ఇరువురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ కుమార్ తెలిపారు. ఏంతటి వారైనా ఎన్నికలకు విరుద్ధంగా మద్యం విక్రయించినట్లయితే వారికి కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు.

మరో ఐదు రోజుల పాటు సాగర్‌కు నీటి విడుదల

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సాగర్ ఆయకట్టుపరిధిలోని పంట పొలాలకు మరో ఐదు రోజులు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సీఎం కేసీఆర్ చేసిన విజ్ఞప్తి మేరకు మరో ఐదు రోజుల్లో నీటి విడుదలకు సీఎం కేసీఆర్ నీటిపారుదల శాఖకు ఆదేశాలిచ్చామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఒక ప్రకటన పేర్కొన్నారు.ప్రధానంగా నియోజకవర్గపరిధిలోని ఏడు మండలాల్లో, ఆయకట్టు పరిధిలో తీవ్ర వర్షాభావ పరిస్థితి నెలకొన్న దృష్ట్యా ప్రస్తుతం విడుదల చేసిన నీరు పూర్తిస్థాయిలో పంటలకుసరిపోదని రైతులు చేసిన విజ్ఞప్తి సీఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు.సీఎం కేసీఆర్ స్పందించి నీటి విడుదలకు ఆదేశాలి చ్చారన్నారు.పంటకీలకదశలో ఉన్న సందర్భంలో నీటి విడుదలను పెంచడం పట్ల రైతులు, రైతుసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.నీటి విడుదలపై ప్రత్యేక దృష్టి సారించి విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే సైదిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

లక్ష్మయ్యకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన కందుకూరి లక్ష్మయ్యను అరుంధతీయ మేధావుల సంఘం ఆధ్వర్యంలో శనివారం తిరుమలగిరి పట్టణంలోని వారి స్వగృహంలో కలిసి శుభాభినందనలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆ సంఘం ప్రధాన కార్యదర్శి భాషపాక చంద్రశేఖర్ మాట్లాడారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కింద నమోదైన కేసుల సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ముఖ్య సలహాదారు బాకి యాదగిరి, కత్తులకోటి, బాకి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



టీఎస్‌పీఎస్‌సీ బోర్డు చైర్మెన్, సభ్యులను తొలగించాలి

- సడక్ బంద్‌లో అఖిలపక్ష పార్టీల నాయకులు
- నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

నవతెలంగాణ-సూర్యాపేట

టీఎస్‌పీఎస్‌సీ ప్రస్తుత బోర్డు చైర్మెన్‌తో సహా సభ్యులను తొలగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్,టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు , ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు కరీం డిమాండ్ చేశారు. శనివారం స్థానిక హైటెక్ బస్టాండ్ ఎదురుగా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిర్వహించిన (సడక్ బంద్) రాస్తారోకోలో వారు మాట్లాడారు.టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన పరీక్షా ఫలితాల లీకేజీ,అమ్మకం వ్యవహారాలతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన గ్రూప్-1 పరీక్షను రాష్ట్ర హైకోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు.16 పరీక్షాపత్రాలు లీక్ కావడమే కాకుండా వాటిని అమ్ముకున్నారని విమర్శించారు.కమిషన్ చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం కొత్త సభ్యులను నియమించాలని, కమిషన్‌ను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని కోరారు. డీఎస్సీ పోస్టుల సంఖ్యను సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 13,500 కు పెంచాలని(బ్యాక్‌లాక్ పోస్టులు



కాకుండా అదనంగా) డిమాండ్ చేశారు.పరీక్షల రద్దుకు కమిషన్ బాధ్యత వహించి పరీక్షలు రాసిన అభ్యర్థులకు రూ.3 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిన కేసీఆర్ రానున్న ఎన్నికల తర్వాత రాజకీయ నిరుద్యోగిగా మారక తప్పదని ఎద్దేవా చేశారు. అనంతరం జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న సీపీఐ(ఎం),కాంగ్రెస్,సీపీఐ, తెలంగాణ జన సమితి, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ, ఇతర ప్రజాసంఘాల కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై అఖిలపక్ష పార్టీల నాయకులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, కాంగ్రెస్ నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, ఆలేటి మాణిక్యం, వాసు, ధరావత్ వీరన్ననాయక్, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు మంద్ర మల్లయ్యయాదవ్, నారబోయిన వెంకట్, వినయ్,వీరునాయక్,ఈశ్వర్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులుగంట నాగయ్య,బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, పోలబోయిన కిరణ్,షేక్ సయ్యద్,పుల్లూరి సింహాద్రి, కారింగుల వెంకన్న, వీరబోయిన రమేష్, నర్సిరెడ్డి, సీపీఐ నాయకులు చామలఅశోక్, నిమ్మల ప్రభాకర్, బూరసైదులు, రూపాని వివేకానంద, ఖమ్మంపాటి రాము, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు నాగేందర్‌నాయక్, ప్రజాసంఘాల నాయకులు ములకలపల్లి రాములు, ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, దండ వెంకటరెడ్డి, ఎల్గూరిగోవింద్, షేక్‌జహంగీర్, అనంత ప్రకాష్, షేక్‌యాకూబ్, మేకనబోయిన శేఖర్, వేల్పుల వెంకన్నదేవరం వెంకటరెడ్డి, వీరబోయిన రవి, చిన్నపంగ నర్సయ్య, వల్లపుదాసు సాయికుమార్, మామిడి సుందరయ్య, ఎం.రాంబాబు, షేక్‌సైదా, అవిరేఅప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

- జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లోని ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌ను ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ శనివారం ప్రారభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐటీకి సంబంధించిన యాప్‌లను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కేంద్ర 24X7 సర్వీస్ అందిస్తుందని తెలిపారు.ఎన్నికల సందర్భంగా ఏమైనా సమస్యలు ఉత్పన్నమైనా ఈ టోల్ ఫ్రీ1950 ద్వారా పరిష్కరించుకోవాలన్నారు.ఈ కేంద్రం ద్వారా సీవిజిల్, ఎంజీఆర్‌ఎస్ సమస్యల పరిష్కారాలు, ఎన్. కోర్ అనుమతులు మొదలగు వాటి గురించి ఈ కేంద్రం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీహెచ్ఓ శ్రీధర్‌గౌడ్, ఏఓ సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో ఎంసీఎంసీపై అవగాహన

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పాత్రికేయ ప్రతినిధులు ఎంసీఎంసీ పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎంసీఎంసీ విధివిధానాలపై పాత్రికేయులకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.దినపత్రికలలో పెయిడ్‌న్యూస్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ నెట్ వర్క్ ప్రకటనలు కమిటీ పరిశీలిస్తోందన్నారు.రోజువారీ వచ్చే ప్రకటనలను డీఐపీఆర్,డీఏవీపీ రేట్ల ప్రకారంగా అంచనా వేసి తదుపరి చర్యలు చేపడ్తామన్నారు. జిల్లాలో పనిచేయుచున్న పాత్రికేయులు ఎన్నికల నేపథ్యంలో ఎంసీఎంసీపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తదుపరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విధివిధానాలపై ఎస్ఎల్ఎంటీ రమేశ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు అవగాహన కల్పించామన్నారు.ఈ సమావేశంలో డీపీఆర్ఓ రమేశ్‌కుమార్, డీఈఐఈ మల్లేశం, డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, డీఎంఓ శర్మ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఎంసీఎంసీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నీరు పోసి మొక్కను బతికించుకుందాం..ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

'నీరు పోసి మొక్కను బతికించు కొందాం -ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం' అనే పిలుపుతో శనివారం సూర్యాపేటలోని భవిత జూనియర్ కళాశాల విద్యార్థులు, మెప్మా స్వయం సహాయక సంఘాలు, రిసోర్స్‌పర్సన్‌లతో నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ ఎస్ వెంకట్రావు ప్రారంభించారు.ర్యాలీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు విలువ తెలియాలి, ఓటు వేయడానికి పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.95శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని, స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం ద్వారా ఉత్తమమైన పాలకులను ఎంపిక చేసుకునే అవకాశం ప్రతి పౌరునికి ఉంటుందని తెలిపారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల మొక్కలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని మొక్కలను మరచిపోకుండా నీరు పోసే విధంగా ఒక వారం పాటు అవగాహన



నూతనకల్‌లో...

కార్యక్రమాలు చేపట్టడానికి పిలుపునిచ్చామని తెలిపారు.జిల్లాలో కమిషనర్, తహసీల్దార్లు,ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ సెక్రెటరీలు, ఏపీవోలు,ఐకేపీ సిబ్బంది అన్ని మున్సిపాలిటీలలో గ్రామాలలో మొక్కలకు నీళ్ల పోసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారన్నారు. అనంతరం విద్యార్థినులచే మానవహారం నిర్వహించి,అనంతరం నీరు పోసి మొక్కను బ్రతికించుకుంటాం-ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటాం అని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్,డీఎఫ్ఓ సతీష్‌కుమార్,హార్టికల్చర్ అధికారి శ్రీధర్, ఏవో సుదర్శన్‌రెడ్డి,జెడ్పీ సీఈవో సురేష్, డీఎస్ఓ, వ్యవసాయ అధికారి రామారావునాయక్,సీపీఓ వెంకటేశ్వర్లు, పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య,పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, డీపీఆర్ఓ రమేష్‌కుమార్,మెప్మా పీడీ రమేష్‌నాయక్,భవిత జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మారం వెంకట్‌రెడ్డి,మున్సిపల్ అధికారులు ఎండి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్.ప్రసాద్, శ్రవణ్‌కుమార్,డీఐఈ మల్లేశం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతనకల్: నీరు పోసి మొక్కలను బతికించండి...ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో కలెక్టర్ వెంకట్రావు ఆదేశాలతో ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహించే మొక్కలను రక్షించే వారోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం పల్లెప్రకృతి వనంలో మొక్కలకు నీరు పోసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిరా, డీటీ శ్రీధర్‌నాయక్, ఎంపీఓ, ఏపీఓ,ఈజీఎస్ సిబ్బంది, సెర్ప్ సిబ్బంది, మహిళాసంఘం సభ్యులు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : సూర్యాపేట కలెక్టర్ ఆదేశాల మేరకు తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలోని కమిషనర్ దండు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించే మొక్కలను రక్షించే వారోత్సవాల్లో భాగంగా 'నీళ్ల పోసి మొక్కను బతికించండి..ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి'అనే నినాదంతో మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం నుండి నెల్లిబండతండా వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ దండు శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షబావ పరిస్థితుల నేపథ్యంలో పట్టణంలో నాటిన హరితహారం చెట్లకు, మరియు పట్టణ ప్రకృతి వనంలోని మొక్కలకు నీటిని పోసి సంరక్షించాలన్నారు.అనంతరం ప్రకృతివనంలోని చెట్లకు, రోడ్డుపై చెట్లకు కమిషనర్ నీళ్ల పోశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, వాటర్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి నీరు పోసి కాపాడాలని పంచాయతీ కార్యదర్శి కొమ్ము అరుణ్ అన్నారు.మొక్కలను రక్షించే వారోత్సవాలలో భాగంగా శనివారం డీ-కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొని మొక్కలకు నీరుపోసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్, వీబీకేలు రేణుక, తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

అర్వపల్లి : నాటిన ప్రతి మొక్కనూ కాపాడుకోవాలని మండల ప్రత్యేక అధికారి రామారావునాయక్ అన్నారు. మొక్కలను రక్షించే వారోత్సవం,ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీఓ సందీప్, ఆర్ఐ కర్నాకర్, పంచాయతీ కార్యదర్శి నాగయ్య,ఏపీఎం పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : నీరు పోసి మొక్కలను, ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మండల కేంద్రంతో పాటు మండలపరిధిలోని సింగారెడ్డి పాలెంలో మండల అధికారులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నీరు పోసి మొక్కను బతికించండి, ఓటు వేసి ప్రజావామ్యాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాంపతినాయక్, తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఏపీఓ రవి, ఎంపీఓ నరేష్, ఏపీఎం అజయ్‌నాయక్, ఈసీ ఏకస్వామి, అటవీశాఖ అధికారి గోవర్ధన్ , సీసీలు చెన్నయ్య, సైదులు ఫీల్డ్ అసిస్టెంట్ కవిత పాల్గొన్నారు.



డివిజన్‌స్థాయి క్రికెట్‌పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రంలో నిర్వహించే డివిజన్‌స్థాయి క్రికెట్‌పోటీలను శనివారం మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల నాగరాజు, ఎంవైసీసీ టీం సభ్యులు నాగరాజు,జాన్‌బాబా, జానుసుందర్,శ్రీను,జాను,యాకుబ్, సుధాకర్, తిరపయ్య,పాల్గొన్నారు.



సీఎం సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

అక్టోబర్ 29 ఆదివారం తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలో జరిగే సీఎం కేసీఆర్ పాల్గొననున్న తుంగతుర్తి సమర శంఖారావం బహిరంగ సభాస్థలాన్ని శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పరిశీలించారు.వీరి వెంట నాగారం సీఐ శివశంకర్, ఎస్సైలు ప్రసాద్, సైదులు ఉన్నారు.

రూ.10 లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణ సమీపంలోనే పెద్దకాల్వ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ఏర్పాటు చేసిన వాహనాల తనిఖీ చెక్‌పోస్ట్ వద్ద మాధవరాయనగూడెం గ్రామానికి చెందిన వస్త్ర వ్యాపారి కందుల వినయ్‌రెడ్డి వద్ద పోలీసులు రూ.10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

విశ్వరూప సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

నవంబర్ 7న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి రాజుమాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ కోరారు. శనివారం పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద విశ్వరూప మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని వారు విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ,ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు ఏపూరి పర్వతాలుమాదిగ,ఎంఈ ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరివేణుల లెనిన్,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికారప్రతినిధి ఏపూరి సత్యరాజు,ఎంఎస్‌పీ జిల్లా నాయకులు కొత్తపల్లి అంజయ్యమాదిగ,ఎంఎస్పీ చిలుకూరు మండల ఇన్‌చార్జి సిద్దెల శ్రీనుమాదిగ,ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల ఇన్‌చార్జి మల్లెపంగు సూరిమాదిగ, పగిడిపల్లి నాగార్జున, చుక్కగోపి, జంతికనాగరాజు, పందివేణు, రాయలతరుణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ హామీలకు ఆకర్షితులై మున్సిపల్‌పరిధిలోని చింతబండకాలనీ నుండి శనివారం కొంతమంది యువకులు కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండలఅధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి. ,పట్టణ అధ్యక్షులు నూకల సందీప్‌రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లుబచ్చలకూరి ప్రకాష్,రణపంగ నాగయ్య, కొనతం రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జంగిలి వెంకటేశ్వర్లు,బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ పాండునాయక్, రామకృష్ణ, మెండే జాను, బూత్ ఇన్‌చార్జి కొప్పుల శ్రీను, మహిళా నాయకురాలు పున్నమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముక్త్యాలకాల్వకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

సాగర్ ఎడమకాల పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ కాల్వకు సామర్థ్యం మేర నీరువిడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు.శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడారు.ఆయకట్టులో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా పార్టీరైతు సంఘం చేసిన పోరాటఫలితంగా నీరు విడుదల చేశామన్నారు.ముక్త్యాల కాల్వకు వెయ్యి క్యూసెక్కులు మాత్రమే విడుదల చేస్తుండడంతో నేటి వరకు సాగునీరు హుజూర్‌నగర్ దాటలేదన్నారు. పూర్తి స్థాయిలో 1700 క్యూసెక్కుల నీరు విడుదల చేయాలని ముక్త్యాల బ్రాంచ్ చివరి భూములకు నీరందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా సాగర్ నీటి విడుదల తేదీ గడువును పెంచాలని డిమాండ్ చేశారు. ఈనెల17,18లలో సూర్యాపేటలో పార్టీ జిల్లా స్థాయి శిక్షణా తరగతులు జరగబోతున్నాయని, వాటిని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గిబ్రహ్మం, మేళ్లచెర్వు, హుజూర్‌నగర్ పార్టీ కార్యదర్శులు వట్టెపుసైదులు, పోసనబోయినహుస్సేన్, కౌన్సిలర్ ఇందిరాల



త్రివేణి,టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు శీలం శ్రీను,రేపాకుల మురళి,తుమ్మకొమ్మయోనా, జక్కుల వెంకటేశ్వర్లు,చిన్నం వీరమల్లు, సీనియర్ నాయకులు పాశం వెంకటనారాయణ, పిట్టల నాగేశ్వరరావు, టౌన్‌కమిటీ సభ్యులు తురక వీరయ్య,శీలం వెంకన్న,రేపాకుల వీరస్వామి, శీలంసాంబయ్య, ఎలక సోమయ్యగౌడ్, పాశం వీరబాబు,మీసాల వీరబాబు, చింతకాయల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



ప్రకృతిని ఆరాధించే పండుగ 'బతుకమ్మ'

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఆడపిల్లలను 'బతుకు అమ్మా'అని మనసారా ఆశీర్వదించే పండుగ బతుకమ్మ పండుగని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక విద్యానగర్‌లోని తన నివాసంలో ఆడపడుచులతో కలిసి బతుకమ్మను పేర్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిబింబమన్నారు. మహిళలకు ప్రతిబింబమైన పూలను ఆరాధించడమంటే వారిని గౌరవించడమేనని పేర్కొన్నారు.ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా, ప్రకృతిని ఆరాధించే ఏకైక జాతి తెలంగాణ జాతి అన్నారు. ప్రకృతిని ఆరాధించే ఈ బతుకమ్మ పండుగ సంస్కృతి తెలంగాణ పేరును విశ్వవ్యాప్తం చేసిందన్నారు.మధ్యలో కొంత నిరాదారణకు గురైన బతుకమ్మ పండుగను ఇంటికి ఇంటికి చేర్చిన ఘనత తెలంగాణ ఉద్యమానిదేనన్నారు.రాష్ట్ర సాధనలో ప్రజలను ఏకం చేయడంలో బతుకమ్మ పండుగ ప్రముఖ పాత్ర వహించిందని తెలిపారు.తొమ్మిది రోజులపాటు జరిగే వేడుకలు సూర్యాపేటలో కూడా అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు.రాష్ట్రంలో వైభవంగా జరిగే బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రాంతాల్లో సూర్యాపేట కూడా ఉంటుందన్నారు. సద్దుల చెరువు ట్యాంకుబండ్ వద్ద నిర్వహించే వేడుకల్లో వేలాది మంది ఆడపడుచులు పాల్గొంటారని తెలిపారు.ఆడపడుచులంతా ఒకచోట చేరి సంప్రదాయం ఉట్టిపడేలా, ఊరంతా ఒక్కటై తమలో బీదా, గొప్పా వర్ణం ,వర్గం అంతా ఒకటే అంటూ జరుపుకునే సాంస్కృతిక పండుగ బతుకమ్మ పండుగ అని కొనియాడారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులందరికి మంత్రి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.సునీత జగదీశ్‌రెడ్డి బతుకమ్మ పాటలు పాడుతూ అందర్ని ఉత్తేజపరిచారు.బతుకమ్మ పాటలతో మంత్రి నివాసం మార్మోగింది.ఈ వేడుకల్లో మంత్రి సతీమణి సునీత, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణమ్మ,కౌన్సిలర్లు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది సీపీఐ(ఎం) మాత్రమే

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

దేశంలో పేద ప్రజల సమస్యలపై పోరాడేది సీపీఐ(ఎం) ఒకటి మాత్రమేనని ఆ పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు.శనివారం హుజూర్‌నగర్ మండలం గోపాలపురం పార్టీ శాఖ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ మతోన్మాద బీజేపీతో దేశంలో ప్రశాంతత నెలకొందన్నారు. ప్రజలపై పెనుభారాలు మోపి వారి నడ్డి విరుస్తుందన్నారు.నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని, దేశసంపదను పెట్టుబడిదారులకు దోచిపెట్టిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు.ప్రజా సమస్యలపై పోరాడి ప్రజల పక్షాన నిలబడుతున్నది సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలను ఓడించాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ శాఖ కార్యదర్శి సిద్దిల వెంకటయ్య, మండల కమిటీ సభ్యుడు చందాల భిక్షం, శాఖ సభ్యులు అన్నపునేని మాధవరావు, అన్నపునేని శోభారాణి, చిన్నమల్ల సాయిలు, గుట్టుప్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



పేద మహిళలకు కుట్టుమిషన్ అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్


పట్టణంలోని వాసవి సేన కమిటీ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఆర్థికసహాయం చేయాలనే ఉద్దేశంతో శనివారం సాయిబాబా గుడి వద్ద ముక్క పృథ్వీకుమార్ ఆర్థిక సహాయంతో వజ్రపు శ్వేతకు రూ.7,000 విలువైన కుట్టుమిషన్ అందజేశారు.ఈ సందర్భంగా దాత ముక్కా పృథ్వీకుమార్ ,నాల్గో వార్డు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ వాసవి సేన కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి ఆర్థిక చేయూత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ముక్క రాజ్యలక్ష్మి, తమ్మన సుజాత తదితరులు పాల్గొన్నారు.



రూ.1.20లక్షల నగదు సీజ్

నవతెలంగాణ-నేరేడుచర్ల

రూ.1.20లక్షల నగదు సీజ్ చేసిన సంఘటన నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి వద్ద శనివారం చోటుచేసుకుంది. ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి చౌరస్తా దగ్గర నేరేడుచర్ల ఎస్ఐ తన సిబ్బందితో కలిసి వెహికిల్ చెకింగ్ చేస్తుండగా నేరేడుచర్ల మండలం కేతిరెడ్డిగూడెంకు చెందిన బొల్లం వీరయ్య యాదవ కులస్తుడు. డ్రైవర్ వృత్తి చేసుకొనే వ్యక్తి తన TS 29T3648 అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనంలో తనిఖీ చేయగా వీరయ్య వద్ద రూ.1.20లక్షలు లభించాయి.ఆ డబ్బుకు సరైన డాక్యుమెంట్స్,ఆధారాలు చూపించక పోవడంతో నగదును సీజ్ చేసి ఆర్డీఓకు అందజేశారు.



కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని, శ్రీ కనకదుర్గ దేవాలయంలో జరుగు, దేవీ నవరాత్రి ఉత్సవాలకు పురస్కరించుకొని శనివారం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు కరపత్రం విడుదల చేశారు. ఆదివారం రోజున అమ్మవారికి అభిషేకం, గణపతి పూజ,రుద్విగ్వ రణం, అఖండ దీపారాధన, కలిసే స్థాపన, మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా ముస్తాబు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భేతి .రాములు, నీలం .పద్మా వెంకటస్వామి, మొరిగాడి.వెంకటేష్,ఐడియా. శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

ఆదివారం | అక్టోబర్ 15, 2023 | www.navatelangana.com

మంత్రి కేటీఆర్‌ను కలిసిన బిక్షమయ్య గౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ను, ఆలేరు మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద .భిక్షమయ్యగౌడ్ హైదరాబాదులో శనివారం ప్రగతిభవన్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పూల బోకే అందజేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి, ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ఇరువురు చర్చించారు.

భువనగిరిలో సడక్ బంద్



భువనగిరి

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వాకం వల్ల గ్రూప్ పరీక్షలకు సిద్ధమై పరీక్షలు రాసిన నిరుద్యోగులు పరీక్షలు రాసిన తర్వాత రద్దు చేసిన విషయంపై నిన్న హైదరాబాదులో ప్రవళిక అనే విద్యార్థి ఆత్మహత్యకు దారి తీసిన విషయంపై నిరసనగా అఖిలపక్షపార్టీల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో సడక్ బంద్ నిర్వహించారు .ముందస్తుగా పలువురు నాయకులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టును సీపీఐ, సీపీఐ ఎంఎల్, కాంగ్రెస్ పార్టీలో తీవ్రంగా ఖండించాయి. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ వారితోపాటు ప్రతిపక్ష పార్టీల నాయకులను కూడా అరెస్టు చేశారు.

ప్రవళికది ఆత్మహత్య కాదు బిఆర్ఎస్ ప్రభుత్వ హత్యనే యువజన కాంగ్రెస్

ప్రవళికది ఆత్మహత్యకాదని బీఆర్ఎస్ ప్రభుత్వ హత్యనేనని పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పడిగెల ప్రదీప్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ భువనగిరి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అవేస్ చిస్తీ అన్నారు. సడక్‌బంద్‌లో వాళ్లుపాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్‌చైర్మెన్ బర్రె జహంగీర్ , కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ఈరపాక నరసింహ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజు, దాసరి మధు, ఎడమ ప్రవీణ్, జిట్ట మల్లారెడ్డి, మాదాస్ గోవర్ధన్, గుమ్మిడి రమేష్, నోముల తరుణ్, కాల్య నాగరాజు, నాకోటి రాము, గోపే బాబు, వడిచర్ల శరత్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండన

ఆలేరు టౌన్ : టీఎస్‌పీఎస్‌సీ బోర్డు రద్దు చేసి నూతన బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన సడక్ బంద్ ధర్నా కార్యక్రమాన్ని అడ్డుకొని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కల్లపు అడవయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం ఆ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఐఎఫ్‌టీయూ , ఇఫ్ట్ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ. జనార్ధన్ , సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు కేమిడి.ఉప్పలయ్య, సీపీఐ జిల్లా నాయకులు చెక్కా. వెంకటేష్, సీపీఐ(ఎం) నాయకులు జూకంటి . పౌల్ ,మొరిగాడి, రమేష్, కిష్టయ్య లను అరెస్టు చేయడం తగదన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ,మామిడాల. బిక్షపతి, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ,బొడ్డు. ఆంజనేయులు, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు నేరేడు .స్వామి ప్రగతిశీల యువజన సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు మారుజోడు. సిద్దేశ్వర్, ప్రగతిశీల యువజన సంఘం యాదాద్రి జిల్లా కార్యదర్శి ఎలగందుల. సిద్దులు , ఐఎఫ్టియు యాదాద్రి జిల్లా సహాయ కార్యదర్శి, పంజాల.మురళి , సిపిఐ ఎంఎల్ నాయకులు నమిలి .అంజిబాబు ,బుడిగే. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు టౌన్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



మండలంలోని నందనం గ్రామంలో గత 15 రోజుల నుండి వానకాలం వరి కోతలు స్టార్ట్ అయిన ఇంతవరకు ఐకేపీ సెంటర్లు తెరవకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని పాడిపంట జిల్లా సమాఖ్య అధ్యక్షులు ములుగు లక్ష్మయ్య కోరారు. శనివారం ధాన్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు కింటాకు రూ. 1500 నుండి 1600 అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారన్నారు . ప్రభుత్వం ద్వారా ఇచ్చే కింటలుకు 2220 ప్రభుత్వం ఇస్తే ప్రైవేటు వారికి 1600లకు అమ్ముకుంటున్నారు ఒక్క క్వింటాలుకు 620 రూపాయలు చొప్పున రైతులు నష్టపోతున్నారు.గంట వరి కోత మిషన్ కిరాయి 2500 , గంటకు ట్రాక్టర్ కిరాయి 1000 రూపాయలు నాటు వేసే కూలీలకు 500 చొప్పున ఎకరానికి 5000 , అడుగుమందు 1600, యూరియా ఒక్క బస్తాకి 300 రూపాయలు పురుగుల మందులకు ఎకరానికి 1500 రూపాయలు ఇవన్నీ కలుపుకుంటే రైతులు ఎంత నష్టపోతున్నారో ఒక్కసారి ఈ ప్రభుత్వం తెలుసుకోవాన్నారు. ఆరుగాలం పంట పండించే రైతుకు మొండి చేయి తప్ప ఎలాంటి లాభం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడమంచి సాయిలు, ఎంపాలా వీరస్వామి రెడ్డి పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు**

నవతెలంగాణ-బొమ్మలరామారం



ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని మరిచి ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు. 9 ఏండ్లపాలనలో రాష్ట్ర ప్రజలకు తీపి మాటలతో ఓట్లు లాగడానికి తప్ప అభివృద్ధి ఏమాత్రం చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం, సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్, మైలారం లక్ష్మయ్య ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలును విస్మరించిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



గతఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో కాయని , సీపీఐ(ఎంఎల్)ఎన్‌డిఆర్ రాష్ట్ర కార్యదర్శి మేక,వెంకటరామ్ రెడ్డి ఆరోపించారు.ఆలేరు మండల కేంద్రంలో శనివారం జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం 67 మంది ప్రతినిధులతో నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర పాలకులు గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మళ్లీ ఎన్నికలని ప్రజల్లోకి ఆయా పార్టీలు వెళ్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి గెలవడానికి కుట్రలు,కుతంత్రాలతో మాయమాటలు చెబుతున్నాయన్నారు. ఎన్నికల్లో ఆయా ప్రభుత్వాలకు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కోమటిరెడ్డి, అనంతరెడ్డి మాట్లాడారు. అనంతరంజిల్లా కమిటీని ఏడుగురు సభ్యులతో ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా పంగ రవి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శ్రేణులు పంగ. అంజయ్య, పంగ. వరలక్ష్మీవస్పరి. బాల మల్లేష్, జాలపు. రామ్ రెడ్డి, మదూరి.వెంకట్ రెడ్డి,కొత్తపేట. చంద్రయ్య,ఐల.రాములు,ముద్దే పాక.గణేష్, కొత్తపేట. విజయ, పి.నాగరాజు, కే.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత దేశెట్టి బుచ్చయ్య కుమారుడు దేశెట్టి చంద్రశేఖర్ ను యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి,ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి, యువజన విభాగ ప్రధాన కార్యదర్శి బొబ్బిల నరసింహారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్, శ్రవణ్ కుమార్ యాదవ్, కలీం, జేమిల్, గోపికృష్ణ పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా యుద్ధ ప్రాతిపదికన ప్రకటించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రకటించాలని ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ పసుపునురి వీరేశం కో కన్వీనర్ మరిగాడు చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆలేరు ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి మంజూరు అయిన మెడికల్ కాలేజీ,వంద పడకల ఆసుపత్రిని వేరే ప్రాంతానికి తరలించడం అన్యాయమని పేర్కొన్నారు.ఆలేరు రెవెన్యూ డివిజన్ కోసం, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.



16న బంద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 16న బంద్‌ను విజయవంతం చేయాలని శివ సేన నాయకులు పూస శ్రీనివాస్ తెలిపారు.శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో 4600 మంది కి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని, పట్టణంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటుచేయాలని కోరారు. నిరుద్యోగులందరూ పాల్గొనాలని కోరారు.



16న జరిగే ప్రజాఆశీర్వాద సభను జయప్రదం చేయండి

- **ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి**

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ఈనెల 16న యాదాద్రి భువనగిరిలో జరిగే ప్రజాఆశీర్వాద సభను వేలాదిమంది తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోచంపల్లి మండల సుమారు 130 వాహనాల్లో అన్ని గ్రామాల నుండి ఎనిమిది వేల మందిని తరలించినట్లు తెలిపారు మండల వ్యాప్తంగా స్వచ్ఛందంగా ప్రజలు తరలి వస్తారన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశం మున్సిపల్ వైస్ చైర్మెన్ లింగస్వామి.బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి రావుల శేఖర్ రెడ్డి కోట మల్లారెడ్డి తడక రమేష్ శ్రీనివాస్ చిలువేరు బాల నరసింహ.కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి చక్రపాణి ,తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శివశంకర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్ చేతుల మీదుగా యాదాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కాంద్రాజు శివశంకర్ నియమిస్తూ శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ, పార్టీని అధికారంలో తేవడానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్రె. అజేయ,యువజన కాంగ్రెస్ నాయకులు ఉట్కూరి. సురేష్ గౌడ్, చిన్నం. రాజు, నీరటి .సందీప్ ,నల్లమాస. రమేష్ , సాయిరాం, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

నవతెలంగాణ-భువనగిరి



జిల్లాలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగను శనివారం మహిళలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలలో బతుకమ్మలను ఒక దగ్గర పెట్టి వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సంబరంగా బతుకమ్మ పండుగలు నిర్వహించుకున్నారు. బంతిపూల అమ్మకాలు జోరుగా సాగాయి. బతుకమ్మ లో పేర్చే తంగేడు, గునుగుపువ్వు, ముత్యాలపువ్వు, చామంతితో పాటు కనకాంబరాలు మల్లె పూల ధరలు ఆకాశాన్ని అంటుకున్నాయి . ఎన్నికల పురస్కరించుకొని కొన్ని పార్టీ నాయకులు బతుకమ్మ వేదికలను ప్రచార నిమిత్తం వాడుకున్నారు. స్థానిక పెద్ద చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాటు చేశారు.

వాత్సల్య కళాశాలలో :- బతుకమ్మ ఉత్సవాలను మహిళలు ఆనందంగా జరుపుకోవాలని అనంతరంలోని వాత్సల్య కళాశాలలో అనుబంధ విద్య సంస్థలలో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు విద్యార్థులు తంగేడు, బంతిపూలతో తయారుచేసిన బతుకమ్మలు ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగాచైర్మెన్ దరిపల్లి నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. అనంతరం బహుమతులు ప్రదారం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ జిలకర వెంకట సురేష్, మహమ్మద్ యాకుబ్ బాబా, కొలను శ్రావణ్ రెడ్డి, నామోజు రమేష్, సురేష్, మహేందర్, శ్యామ్ కుమార్, నాగ మల్లేష్, నరేందర్ రెడ్డి, వీరయ్య, బిక్షపతి, రామకృష్ణ, బీవీ రెడ్డి, గోపాలకృష్ణ, సురేంద్ర, డాక్టర్ శరత్ చంద్ర, సంధ్య, ఉమా, స్రవంతి, సుమలత,పరశురాములు మల్లేశం మోయిన్, మాధవి, ఉషారాణి, ప్రియాంక పాల్గొన్నారు.

వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలో రామలింగంపల్లి గ్రామంలో గల రామలింగేశ్వర ఫంక్షన్ హాల్ లో వారం రోజులు క్రితం దొంగలించిన ఆభరణాలను, శనివారం ఎస్సై శ్రీనివాసరెడ్డి పట్టుకున్నారు.ఎస్సై వివరాలు ప్రకారం..మడిగెల బాల చందర్, 22 సంవత్సరాలు కులము ముదిరాజ్, మల్కాజ్ గిరి, మండలం షామీర్ పేట పెద్దమ్మకాలనీ ఉంటానన్నారు. అనంతరం వ్యక్తిని రిమాండ్ తరలించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జనార్ధన్, రాజు సిబ్బంది పాల్గొన్నారు.

పొన్నాల లక్ష్మయ్యని కలసిన బిక్షమయ్య గౌడ్

ఆలేరుటౌన్:మాజీ మంత్రి,పీసీసీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పొన్నాల .లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి శుక్రవారం రాజీనామా చేయడంతో, హైదరాబాదులోని ఆయన నివాసం వద్ద శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తో కలిసి, ఆలేరు మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,బూడిద. బిక్షమయ్యగౌడ్ మర్యాదపూర్వకంగ కలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. పొన్నాల. లక్ష్మయ్య సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. పొన్నాలని కలిసిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ, దాసోజు. శ్రావణ్ , శాసనసభ్యులు ,శానంపూడి.సైదిరెడ్డి, రాష్ట్ర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

- **అనిల్ కుమార్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డి**

నవతెలంగాణ- భువనగిరిరూరల్



భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని మన్నేవారు పంపు గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంతకుముందు పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ప్రజా సమస్యలు తీర్చడంలో ముందుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్ల రాజశేఖర్ రెడ్డి, నాయకులు గంగాదేవి రవి, మేడబోయిన రాము, లక్ష్మణ్, ఉడుత శ్రీకాంత్, బోయిని మధు, అంకర్లా కిషన్, కనకరాజు, తిరుమలేష్, వెంకటేష్, మల్లేష్ , మల్లె బోయిన శ్రీశైలం, మేడబోయిన మధు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ -రాజాపేట

రాజపేట మండలంలోనీ పారుపల్లి గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీకి చెందిన 100 మంది శనివారం ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లిజిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్యలి సమక్షంలో పారుపల్లి గ్రామానికి చెందిన లిఆలేరు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మరెడ్డి,మాజీ ఎంపీటీసీ రావుల బాలరాజు,మాజీ సర్పంచ్ వీరయ్య,పాల సంఘం ఛైర్మన్ కాలే నరసింహులు,లి తో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరులో బీసీ నాయకుడిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జూకంటి రాములు, జన్నపల్లి కొండల్ రెడ్డి, ఉపేందర్, శ్రీనివాసు, కాలే విజయ్, మోత్కుపల్లి కళ్యాణ్, ప్రభాకర్, కడారు మహేష్ ,బాల మల్లేశం, నర్సింలు, వీరయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

ఆలేరు టౌన్:ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామం నుండి బీఆర్ఎస్‌కు చెందిన సుమారు 80 మంది కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీర్ల ఐలయ్యను ఎమ్మెల్యే గా గెలిపించుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కానుగు. బాలరాజు , రాఘవాపురం ఎంపీటీసీ ఆరే. ప్రశాంత్, బాలరాజు, విక్రమ్ పాల్గొన్నారు.

బీసీలకే మద్దతు ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరి



బీసీలు పోటీ చేస్తున్న చోట బీసీలకే మద్దతు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే వర్దాల శ్రీరాములు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక ఎస్‌వి హోటల్లో పద్మశాలి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నేత మూత పద్మశాలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ భువనగిరి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. అన్ని బీసీ కులాలు ఏకమైతే ఓసీ కులాలకు రిజర్వేషన్ ఇయ్యాల్సి ఉండేదని. ఇప్పటికైనా మున్నూరు కాపులు, ముదిరాజులు, కురుమ యాదవులు, గౌడ ,పద్మశాలీలు పంచ కులాలు ఐక్యతగా ఉంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. జలదృశ్యం వద్ద మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మణ్ బాపూజీ తన ఇల్లును బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా కార్యకలాపాలకు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఇల్లు లేకుండా చేసిన ఘనత పాలకులకే దక్కిందన్నారు. ఈ సమావేశంలో నిజాం కాలేజీ ప్రొఫెసర్ తడక యాదగిరి .తిరందాసు ధనుంజయ్య, చిక్కా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వల్లందాసు అది నారయణ, గడిపెల్లి పరమేశ్వర్ నేత, చిక్క కృష్ణ మోసం వెంకటేశం, హనుమాన్ల బాలరాజు, పేర్ల పురుషోత్తం పట్నం కృష్ణకుమార్ ,వెళ్లే సత్యనారాయణ ,చిందం కృష్ణ పాల్గొన్నారు.

పంతంగి టోల్‌గేట్ వద్ద నగదు పట్టివేత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పంతంగి టోల్గేట్ వద్ద ఎన్నికల నియమావళి తనిఖీల్లో భాగంగా ఇద్దరు వ్యక్తుల నుండి లక్ష 75 వేల నగదును స్వాధీనం చేసుకున్నారని శనివారం సాయంత్రం చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ దేవేందర్ తెలిపారు.ఎన్నికల ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చాక ఒక వ్యక్తి దగ్గర 50 వేల రూపాయలు ఉండాలని నిబంధన ఉంది.దానికి మించితే వాటికి బిల్లులు చూపాలని ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని పట్టుబడ్డ నగదును జిల్లా ట్రెజరీ కార్యాలయం నల్గొండ లో డిపాజిట్ చేశామని చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవేందర్ తెలిపారు.

ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

• ఎస్సై కె.రంగారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కే. రంగారెడ్డి అన్నారు.శనివారం మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో గ్రామస్తులతో ఎన్నికల నియమాలపై కౌన్సిలింగ్ నిర్వహించి మాట్లాడారు.బెల్ట్ షాపులను నడపరాదని,రాత్రి పది దాటితే ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న అనుమతి తప్పనిసరి అని అన్నారు.ప్రభుత్వపరమైన ఆస్తులపై వాల్ పెయింటింగ్ కానీ,పోస్టర్లు కాని అంటించరాదన్నారు.50,000 కంటే ఎక్కువ నగదును తీసుకెళ్తే ఎలాంటి ఆధారాలున్నా నగదు సీజ్ చేస్తామని తెలిపారు.వాట్సాప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగించే వార్తలు వస్తే ఆ గ్రూపు అడ్మిన్ పైన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలను పాటిస్తూ, ఓటు హక్కును వినియోగించుకొని,ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని కోరారు.సమావేశంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్ దశరథకు ఘనసన్మానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ దశరథ్ ను రాష్ట్ర గిరిజన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా శనివారం సన్మానించారు.ఈ సందర్భగా శాలువాలు, పూలదండలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా కోట్యానాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజునాయక్, టీజీయూఎస్ జిల్లా అధ్యక్షులు రామానాయక్, ఉద్యోగుల సంఘ అధ్యక్షులు హాజీనాయక్, జిల్లా కార్యదర్శి జగ్గునాయక్, డివిజన్ నాయకులు బానోతు సైదులునాయక్, బావుసింగ్‌నాయక్, సంఘ్యు, సైదులు, స్వామినాయక్, రామకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





స్త్రీలకు జరిగిన అన్యాయం నుండి పుట్టిందే..బతుకమ్మ

• పోరాట కాలంలో నలిగిపోయి బతుకమ్మలుగా మారి

బతుకమ్మ...
బతుకమ్మ...
ఉయ్యాలో ....మాతల్లి బతుకమ్మ
ఉయ్యాలో... అంటూ పాడుతూ
ఆడుతూ జరుపుకునేది బతుకమ్మ
పండుగ అనుకుంటాం..దాని వెనక
స్త్రీలకు జరిగిన అన్యాయాలు, నలిగిన
బతుకులు మరెన్నో గాథలు
దాగిఉన్నాయి. నేడు రకరకాలుగా
జరుపుకుంటున్న బతుకమ్మ
పండుగపై నవతెలంగాణ
ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-మఠంపల్లి

దేశంలో అనేక ప్రాంతాలలో దసరా పండుగ ఘనంగానే నిర్వహిస్తారు.. మైసూర్, కలకత్తా, ఒరిస్సా, గుజరాత్, విజయవాడ, తెలంగాణలో అత్యంత వైభవంగా జరుపుకుంటారు. తెలంగాణలో ప్రత్యేకంగా తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ పండుగకు అనాది నుండి ఎంతో ప్రాధాన్యత ఉంది. వర్షాకాలం చివర్లో శీతాకాలం తొలిరోజుల్లో వచ్చే పండుగ భూమితో, జలంతో, మానవ సంబంధాన్ని సంబరం జరుపుకోబడుతుంది. చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లి ఎక్కడ చూసినా నీళ్లతో కలకల్లాడుతూ ఉంటాయి. వర్షాలతో చెట్లు, చేమలు పచ్చదనంతో నిండుకుంటాయి. ఈ కాలంలో అందుకే తీరొక్కపూలతో బతుకమ్మలు పేర్చి ఆటలాడి పాటలు పాడి నీటిలో వదులుతారు. ఇంతవరకు అందరికీ తెలిసిందే.

బతుకమ్మ పండుగ ఎలా వచ్చింది అనేది రకరకాల కథలు ఉన్నాయి. చరిత్ర ఎవరు ఏవిధంగా చెప్పినా తెలంగాణ ప్రాంతంలో ప్రత్యేకత ఉంది. నాటి నవాబులు, భూస్వాముల,పెత్తందారుల చేతుల్లో నలిగిపోయిన తెలంగాణ మహిళల బతుకులు దుబ్బరంగా ఉండేవి. చెరసబడ్డ చెల్లెళ్లు అనేకమంది వారి అకృత్యాలకు బలిగిపోయి ఆత్మహత్యలు చేసుకుని మరణించినవారువున్నారు. వారందరిని యాది చేసుకుంటూ తోటి మహిళలు వారికి ప్రత్యేకంగా పూలను పేర్చి "బతుకమ్మ లేక బతుకు అమ్మ" అంటూ దీవిస్తూ బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ గుర్తు చేసుకునేవారు. తంగెడ, గునుగు, బంతి, చామంతి, నందివర్ధిని తీరక పూలుతెచ్చి తాంబాలం లేక పల్లెంలో ఎత్తుగా పేర్చి,పైన పసుపు ముద్దపెట్టి అగరవత్తులు వెలిగించి ఇండ్ల నుండి ఎత్తుకొచ్చి కూడళ్లలో అందరూ తెచ్చిన బతుకమ్మలు పెట్టి మేళాలు,డబ్బు చప్పులతో పాటలు పాడతారు. తొమ్మిది రోజులు బతుకమ్మతో పండుగ ముగుస్తుంది. తెల్లవారి దసరా పండుగ జరుపుకుంటారు.ఆరోజు ఆయుధ పూజా,సాయంత్రం జమ్మి పూజా, పాలపిట్ట దర్శనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ప్రభుత్వం బతుకమ్మ చీరలు బంగారు బతుకమ్మ అంటూ ఆర్భాటంగా చేస్తుంది.నేటి ఆధునిక సమాజంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన పసిపిల్లల నుండి పండు ముసలి వరకు ఎన్నో అకృత్యాలు జరుగుతున్నాయి. బతుకు,బతికించు అనే నినాదం బతుకమ్మ పండుగ నుండే వచ్చింది. ఏసమాజంలో నైనా మహిళలపై జరిగే అకృత్యాలకు అంతం కావాలనేదే లక్ష్యం.మహిళల మనుగడపై పుట్టిందే బతుకమ్మ అనేది ఎవరు అవునన్నా కాదన్నా వాస్తవ సత్యం.

నేడు హస్తం అభ్యర్థుల ప్రకటన..!

నవతెలంగాణ- మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా సీనియర్ నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజవర్గాల నుంచి అభ్యర్థులను ఖరారు చేసి నేడు ప్రకటించనున్నారు.. ఇందులో ప్రధానంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి(నల్గొండ) పద్మావతి రెడ్డి (కోదాడ) ఉత్తంకుమార్ రెడ్డి (హుజూర్నగర్) కుందూరు జైవీర్ రెడ్డి(నాగార్జునసాగర్) బాలు నాయక్ (దేవరకొండ) కుంభం అనిల్ కుమార్ రెడ్డి (భువనగిరి) బీర్ల ఐలయ్య (ఆలేరు) పేర్లు ఉండనున్నాయి. తీవ్రంగా పోటీ ఉన్న నకిరేకల్ సూర్యాపేట తుంగతుర్తి నియోజవర్గాల అభ్యర్థులను రెండో విడతలో ప్రకటించనున్నట్లు సమాచారం. ఇందులో నకిరేకల్ నుండి వేముల వీరేశం, సూర్యాపేట నుండి దామోదర్ రెడ్డి, తుంగతుర్తి నుండి అద్దంకి దయాకర్ పేర్లు దాదాపు ఖరారు కానున్నట్టు ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

వామపక్షాలతో దోస్తీ రెండు సీట్లు కేటాయింపు

ఇండియా కూటమిలో భాగస్వామ్యంగా ఉన్న వామపక్షాలను కాంగ్రెస్ పొత్తు కుదురుంచుకుంది. శనివారం ఢిల్లీలో రాహుల్ గాంధీ నేతృత్వంలో నల్గొండ ఖమ్మం జిల్లాల అగ్రనేతలతో సుదీర్ఘంగా చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. సీపీఐ(ఎం), సీపీఐ పార్టీలకు చెర్రీ రెండు స్థానాలు కేటాయించాలని నిర్ణయించినట్టు విశ్వసనీయ సమాచారం. ఉమ్మడి జిల్లాలో సీపీఐ(ఎం)కు మిర్యాలగూడ, సీపీఐకు మునుగోడు స్థానాలను పొత్తులో భాగంగా కేటాయించేందుకు నిర్ణయం చేసినట్టు ఢిల్లీలో జరిగిన చర్చలు బట్టి అర్థమవుతుంది. ఈ నియోజకవర్గంలో ఆశావాహులను బుజ్జగించి వామపక్షలతో పొత్తులో భాగంగా సీట్లు సర్దుబాటు చేసినట్టు సమాచారం.

రంగంలోకి ఫోర్ మెన్ కమిటీ

సీనియర్ నాయకుడు జానారెడ్డి అధ్యక్షతన అధిష్టానం ఫోర్ మెన్ కమిటీని నియమించింది. అసంతృప్తులను బుజ్జగించడంతోపాటు రెబెల్ బెడద లేకుండా చూసేందుకు ఈ కమిటీకి బాధ్యతలు అప్పగించింది. ఇప్పటికే ఓ మారు సమావేశం నిర్వహించి చర్చించారు. ఉమ్మడి జిల్లాలో టికెట్ ఆశించి బంగ పడి పోతున్న నేతలను ఒక్కొక్కరిని పిలిచి కమిటీ నేరుగా బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యింది. పార్టీ అధికారంలోకి వస్తుందని భవిష్యత్తులో మంచి పదవులు ఇస్తామని వారికి భరోసా కల్పించి రెబల్ బెడద లేకుండా ఉండేందుకు కమిటీ తీవ్ర కసరత్తు చేస్తుంది. అసంతృప్తులు పార్టీ మారకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులకు గెలుపుకు కృషి చేయాలని భవిష్యత్తులో దానికి తగ్గ ప్రతిఫలం అందిస్తామని భరోసా ఇస్తూ నేతలు ఐక్యతను పెంచే పనిలో పడ్డారు. ఈనెల 18న రెండో విడత అభ్యర్థుల ప్రకటించనుండడంతో అందులో ఉన్న అసంతృప్తులను సైతం ఇప్పటినుంచే బుజ్జగిస్తున్నారు. దీంతో టికెట్లు దాదాపు ఖరారు కావడంతో ఇక ప్రచారం పైన దృష్టి సారించనున్నారు.

ఉమ్మడి జిల్లాలో తేలనున్న భవితవ్యం..!!
ఏడుగురికి ఛాన్స్..
రెండు వామపక్షాలకు ఖరారు
రెండో విడతలు మరో ముగ్గురి ఎంపిక
ఉత్కంఠకు హస్తం నేతలు స్వస్తి
రంగంలోకి ఫోర్ మెన్ కమిటీ

ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటన నేడు జరగనుంది. అనేక కమిటీల సుదీర్ఘ చర్చ అనంతరం ప్రజల్లో బలబలాలు, రాజకీయ అనుభవాలు, సామాజిక సమీకరణలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులను దాదాపు ఖరారు చేశారు. శనివారం ఢిల్లీలో జరిగిన స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకున్నారు. మొదటి విడతలో 58 మంది పేర్లను ప్రకటించనున్నట్టు ఆ పార్టీ జాతీయ నేత మురళిధరన్ మీడియాకు తెలిపారు. ముందుగా ఒక పేరు వచ్చిన నియోజవర్గాలు, సఖ్యత కుదిరిన నియోజకవర్గాల నుండి అభ్యర్థులను ప్రకటించనున్నారు. అంతగా అసంతృప్తి లేని నియోజవర్గాలలో మొదటి విడత లోనే విడుదల చేసేందుకు నిర్ణయించారు.

16న భువనగిరిలో సీఎం సభ

• భద్రత ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ రాజేష్ చంద్ర



నవతెలంగాణ -భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈనెల 16న జరగబోయే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజా ఆశీర్వాద సభకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ప్రజా ఆశీర్వాద సభ భువనగిరిలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో సభ ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి దగ్గరుండి సభ ఏర్పాట్లను స్వయంగా పరిశీలిస్తున్నారు. ఎన్నికల సమరం మోగిన తర్వాత యాదాద్రి జిల్లాలో రెండో సభకు విచ్చేయుచున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు రానున్నారు. భువనగిరి నియోజకవర్గంలో పైళ్ళ శేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజల్లో వివరిస్తూ అన్ని మండలాలలో ముఖ్య కార్యకర్తలు నాయకులు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ సభకు భారీ ఎత్తున వచ్చే విధంగా కార్యకర్తలు ప్రజలను చైతన్య పరుస్తూ గ్రామాలలో సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సభను భారీ ఎత్తుగా జన సమీకరణ తేవాలని ముఖ్య నాయకులకు సూచనలు చేస్తూ ఈ ప్రజా ఆశీర్వాద సభలను విజయవంతం చేసి గెలుపును చంద్రశేఖర రావుకు అందించాలని కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరూ ఈ ఆశీర్వాద సభకు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

భద్రత ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ

జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న సందర్భంగా శనివారం సాయంత్రం డీసీపీ రాజేష్ చంద్ర భద్రతా చర్యలను ఏర్పాట్లను పరిశీలించారు. వారికి పలు సూచనలు చేశారు .



'ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవు'

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ జె.శ్రీనివాస్ హెచ్చరించారు.శనివారం ఆయన కలెక్టర్ ఆదేశాను సారం తిమ్మాపురం గ్రామంలో మహిళాసంఘం స్థలంపై విచారణ నిర్వహించామని, ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో కొంత మంది గ్రామాలలో వివిధ వర్గాల మధ్యవివాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారనానరు.ఇటువంటి చర్యలు చేపడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికలు పూర్తి కాగానే ఈ స్థలం విచారణ చేపడ్తామని, అందుకు సహకరించాలని సూచించారు.ఆయన వెంట ఎంపీఓ సందీప్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

సీసీ రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

• యాదగిరి పల్లి గ్రామస్తుల డిమాండ్



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

మున్సిపల్ పరిధిలోని యాదగిరి పెల్లి గ్రామ శ్మశాన వాటిక వెళ్లే సీసీ రోడ్డును యాదాద్రి దేవస్థానం ప్రధాన అర్చకుడు నల్లంతిగల్ లక్ష్మీనరసింహచార్యులు ఆయన ముగ్గురు కుమారులు ధ్వంసం చేశారని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని యాదగిరి పల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు.సీసీ రోడ్డు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ శనివారం నిరసన తెలిపి స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మెన్ మేడబోయిన కాటంరాజు, కౌన్సిలర్లు సీసా విజయలక్ష్మి కృష్ణగౌడ్,బూడిద సురేందర్ ,బీఆర్ఎస్ టౌన్ సెక్రెటరీ జనరల్ పాపట్లనరహరి, మిట్ట వెంకటయ్యలు మాట్లాడుతూ గతంలో జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన రోడ్డును శుక్రవారం అర్ధరాత్రి జేసీబీలతో తొలగించారన్నారు. ప్రధాన అర్చకుల తో పాటు అతని కుమారులైన ధర్మ ప్రనిత్ ,ఫణీంద్ర ,సిద్ధార్థ లు రోడ్డు తొలగించి గ్రామస్థుల మనోభావాలు దెబ్బతీశారన్నారు.అన్యాయంగా రోడ్డు తొలగించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకొని వారి సొంత నిధులతోనే రోడ్డు నిర్మాణం చేసేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు శిఖ శ్రీనివాస్, రామచందర్ ,జానీ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

కలిచివేసిన ప్రవళిక ఆత్మహత్య : కాంగ్రెస్

నవతెలంగాణ-మిర్యాలగూడ

వరంగల్లో విద్యార్థిని ఆత్మహత్య కలిసి వేసిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక రాజీవ్ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రధానంగా నియామకాలతో మా బతుకులు బాగుపడతాయని ఎంతో ఆశపడ్డ నిరుద్యోగులకు కేసీఆర్ ప్రభుత్వంలో నిరాశ ఎదురవుతుందని విమర్శించారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ కుటుంబానికి లాభం జరిగిందని నిరుద్యోగుల భవిష్యత్తు అందకారంగా మారిందన్నారు. లక్షలు ఖర్చు చేసి శిక్షణ పొందిన నిరుద్యోగులకు పేపర్ లీకేజీ కారణంగా తీవ్రంగా నష్టపోయి మనోవేదన పడుతున్నారని అందులో భాగంగానే నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, దేషిడి శేఖర్ రెడ్డి,గంధం రామకృష్ణ, మోయిజ్, బెజ్జం సాయి,పొలగని వేకటేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షడు ఎస్కె అజహర్, అబ్దుల్లా,రమేష్ నాయక్, శరత్, ఇమ్రాన్, విష్ణు, పళ్ళు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలను పూడ్చిన జీఎంఆర్ సంస్థ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణ కేంద్రంలో గల సర్వీస్ రోడ్డు గుంతలమయంగా మారడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జంపాల వెంకన్న కోరిక మేరకు జీఎంఆర్ సంస్థ వారు శనివారం గుంతలు పూడ్చారు. జీఎంఆర్ సంస్థ సంస్థ వారికి ఈ సందర్భంగా జంపాల వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.



పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలివ్వాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామపంచాయతీలో రెవెన్యూ సర్వేనెంబర్ 38 గల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇంటి స్థల పట్టాలు ఇవ్వాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బండ్లపల్లి గ్రామంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ కులాల వారు అనేకమంది పేదలకు ఇంటి స్థలాలు లేక బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తుందన్న ఆశతో రోజుల తరబడి ఎదురు చూసి రాకపోవడంతో పేదలు నిరాశకు గురయ్యారన్నారు.బండ్లపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న ప్రభుత్వభూమిలో సుమారు 100 మంది పేదలు నివాసం ఏర్పరచుకుంటున్నారని తెలిపారు.వారందరికీ సంబంధిత అధికారులు వెంటనే పరిశీలన చేసి అర్హులందరికీ ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పేదలందరికీ ఇళ్ళు, స్థలాలు ఇస్తామని మోసపూరితమైన వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను నిరంతరం మోసం చేస్తూనే ఉందన్నారు.రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, కోక సరిత, ఏపూరిపద్మ, కోక ప్రభాకర్, చెరుకుమరియమ్మ, ఏపూరినరేష్, రేణుక, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శనివారం హైదరాబాద్, వరంగల్ జాతీయ రహదారిపై చెక్‌పోస్టు వద్ద 3లక్షలా 48 వేల ,350 రూపాయల నగదును, పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డాయి. ఏసిపి శివరాంరెడ్డి,సిఐ సురేందర్ రెడ్డి , ఎస్సై, జి. వెంకట శ్రీను తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏపీ 07, టీడీ 3369, వాహనంలో ప్రయాణిస్తున్న , లెగిసెట్టి విజయ్ కుమార్ కు చెందిన 51, వేల 500 వందల రూపాయలు , హైదరాబాద్ సరూర్ నగర్ కు చెందిన నెంబరు, టీఎస్ 07, యుజి 8314, వాహనంకు చెందిన అబ్దుల్ రహీం వద్ద 69 వేల 850 రూపాయల నగదు, వాహనం నెంబరు టీఎస్ 26 టి ఎ, 5314 వాహనంలో హనుమకొండ కు చెందిన సయ్యద్ అబ్జలు వద్ద, 1,70,000 రూపాయలు, హనుమకొండ కు చెందిన మరొక వాహనం ఎపి 09 ఎ టీ వాహనంలో ఆసిఫ్ పాషా కు చెందిన 5 7000 రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థలాలను కాపాడుకునేందుకు యత్నం

ఇప్పటికే ప్రభుత్వ పెద్దలను కలిసిన అక్రమ పట్టాదారులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

న్యాయం, ధర్మం కాపాడే నాలుగో స్తంభాన్ని అడ్డుపెట్టుకొని జీవో నెంబర్ 59 ద్వారా అక్రమంగా స్థలాలను పొందిన కొందరు నిన్నటి వరకు స్థలాలను పొందలేదని తప్పుడు ప్రచారం చేశారు. నేడు విషయం బహిర్గతం కావడం, అధికారులు ఎంక్వయిరీ ప్రారంభించడంతో స్థలాల క్రమబద్ధీకరణ రద్దు అవుతుందని తెలియడంతో ఎలాగైనా ఆ స్థలాన్ని రక్షించుకోవాలని తాపత్రయం వారిలో మొదలైంది. అక్రమంగా స్థలాలను పొందినవారు శుక్రవారం రాత్రి ప్రభుత్వ పెద్దలను కలిసినట్లు సమాచారం. వారు కూడా సదరు జర్నలిస్టులను మందలించినట్టు సమాచారం. వారి ద్వారా జిల్లా అధికారులపై ఒత్తిడి పెంచి స్థలాలను కాపాడుకోవాలని తీవ్రస్థాయిలో ప్రయత్నం జరుగుతుందని తెలిసింది. ఈ విషయం ఇలా ఉంటే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ నాయకులు మాత్రం తమ చేతిలో ఉన్న ఈసీని బ్రహ్మాస్త్రంగా వాడుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. సోమవారం మరోసారి జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేయాలని సిద్ధమైనట్లు జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ నాయకులు తెలిపారు. ప్రభుత్వ పెద్దలు కూడా విషయంపై స్పందించాలని, జిల్లా కలెక్టర్ న్యాయం చేయాలని కోరుతున్నారు. అక్రమ స్థలాలను రద్దు చేస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బుద్ధవనాన్ని సందర్శించిన పూణే డెక్కన్ కాలేజీ విద్యార్థులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టును పూణేలోని డెక్కన్ కాలేజీలో ఎంఏ పురావస్తు శాస్త్రం చదువుతున్న విద్యార్థులు శనివారం సందర్శించారు. ఆచార్య గన్ వీర్ ఆధర్యంలో 40 మంది విద్యార్థులు, బుద్ధ క్షేత్రాల అధ్యయనంలో భాగంగా శనివారం వారు బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి, మల్లేపల్లి లక్ష్మయ్య ఆదేశాలపై, బుద్ధవనం ప్రాజెక్టు బుద్ధిస్ట్ ఎక్స్‌ఫోర్ట్ కన్సల్టెంట్, పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈఓ, డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, డెక్కన్ కాలేజీ విద్యార్థులను బుద్ధవనంలోని ఎంట్రన్స్ ప్లాజా, బుద్ధ చరితవనం, జాతకవనం, ధ్యానవనం, స్థూప వనం మహాస్తుపాల గురించి వివరించగా, వారు ఆసక్తికరంగా విని బుద్ధ వనం లాంటి బుద్ధ వారసత్వ తీన్మార్కును మేమెక్కడ చూడలేదన్నారు. బుద్ధుని జీవిత జాతక కథలు, బుద్ధ చిహ్నాలు, వాస్తు విశేషాలపై విద్యార్థుల ప్రశ్నలకు శివనాగిరెడ్డి సాదరంగా సమాధానాలు ఇచ్చారు. బుధవారం శిల్ప సౌందర్యం తమను మంత్రముగ్ధుల్ని చేసిందని, నిర్మాణాలు అదరహో అనిపించాయని వారన్నట్లు శివ నాగిరెడ్డి తెలిపారు.

నల్లగొండ జిల్లాలో మాయమైన నియోజకవర్గాలు ఇవే

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1952లో ఏర్పడిన నియోజకవర్గాలు ఇప్పుడు కొన్ని కనుమరుగయ్యాయి. పలుమార్లు నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగింది. చిన్న కొండూరు, పెద్దమునిగల్, నాగారం, పెద్దపూర నియోజకవర్గాలు పూర్తిగా మాయమయ్యాయి. 1962లో నాగారం నియోజకవర్గం 1967లో తుంగతుర్తిగా, 1962లో పెద్దపూరగా ఉన్న నియోజకవర్గం 1967లో చలకుర్తిగా, 1952లో పెద్ద మునిగల్‌గా ఉన్న నియోజకవర్గం 1957లో మిర్యాలగూడగా, 1952లో చిన్న కొండూరుగా ఉండగా 1967లో మునుగోడుగా రూపాంతరం చెందింది. 1978లో ఏర్పడిన హుజూర్‌నగర్ నియోజకవర్గం రద్దుకగా 2009లో తిరిగి ఏర్పడింది. 1978లో ఏర్పడిన రామన్నపేట నియోజకవర్గం రద్దయి 2009 సంవత్సరంలో నకిరేకల్‌గా ఏర్పడింది.

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కమ్యూనిస్టుల, కాంగ్రెస్‌లదే ఆధిపత్యం



- మూడు దశాబ్దాలు సాయుధ పోరాట స్ఫూర్తినిచ్చిన ప్రజలు

ఉమ్మడినల్లగొండ జిల్లాలో నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించిన హుజూర్‌నగర్ ప్రాంతం పోరాట విరమణ అనంతరం జరిగిన ఎన్నికల వరుసగా నాలుగు సార్లు కమ్యూనిస్టులను గెలిపించారు. అనంతరం కాంగ్రెస్‌కు పట్టంకట్టారు.నియోజకవర్గ మిర్యాలగూడలో కలిసిన అనంతరం మళ్లీ నాలుగు సార్లు సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించారు.నియోజకవర్గ ప్రజలు మూడు దశాబ్దాలపాటు సాయుధ పోరాట స్ఫూర్తినిచ్చారు. తిరిగి నియోజకవర్గంగా ఏర్పడతంతో మహాకూటమి పొత్తులో భాగంగా బీఆర్ఎస్ టికెట్ ఇవ్వటం జరిగింది. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపాలైంది. వరుసగా మూడుసార్లు ఓటమి చెందారు. నియోజక వర్గంలో ఉన్న మిర్యాలగూడలో కలిసిన మ్యూనిస్టుల, కాంగ్రెస్ లదే ఆదిపత్యంకొనసాగుతూ వస్తుంది. ఈనేపథ్యంలో హేమాహేమీలను చట్టసభలకు పంపిన ఘనమైన చరిత్ర హుజూర్‌నగర్ నియోజకవ ర్గానిది. హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రస్థానం పై నవ తెలంగాణ ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-మఠంపల్లి

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో హుజూర్ నగర్ నియోజకవర్గం 1952 ఏర్పడింది.ఆసమయంలో ఉమ్మడి కమ్యూనిస్టు తరుపున పీడీఎఫ్ అభ్యర్థికి నరసింహులు కాంగ్రెస్ అభ్యర్థి సుమిత్రా దేవేపై గెలుపొంది మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యేగా చట్టసభలో అడుగు పెట్టారు.అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో జయ సూర్య పీడీఎఫ్,కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ఎన్ రావు పై విజయం సాధించారు. జయసూర్య ఎమ్మెల్యే తో పాటు మెదక్ ఎంపీగా గెలవడంతో ఉపఎన్నికలు వచ్చాయి.ఆఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థి మగ్దూం మొహినుద్దీన్ కాంగ్రెస్ అభ్యర్థి జీఎస్ రెడ్డి పై గెలుపొంది ఒకే ఏడాదిలో మూడు సార్లు జరిగిన ఎన్నికలలో ఇక్కడి ప్రజలు తిరుగులేని విజయాల అందించి పోరాట స్ఫూర్తిని చాటారు. 1975లో దొడ్డ నరసయ్య పీడీఎఫ్ కాంగ్రెస్ అభ్యర్థి బివిరావు పై గెలిచారు.1962లో దొడ్డ నర్సయ్య పై కాంగ్రెస్ అక్కిరే అక్కిరాజు వాసుదేవరావు కాంగ్రెస్ గెలిచారు. 1967లోనూ అక్కిరాజు వాసుదేవరావు గెలిచారు. 1972లో వాసుదేవరావు కాంగ్రెస్‌పై కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి కేసర జితేందర్ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీచేసి గెలిచారు. అనంతరం పునర్విభజనలో భాగంగా హుజూర్‌నగర్ ప్రాంతం లో నేరేడుచర్ల, గరిడేపల్లి, మఠంపల్లి, హుజూర్‌నగర్ ప్రాంతాలు మిర్యాలగూడలో కలిపారు. అనంతరం 1978 లో జరిగిన ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గంలో అరిబండి లక్ష్మీనారాయణ సీపీఐ(ఎం),కె.వి.రెడ్డి పై గెలిచారు. ఆనాడు కేవీరెడ్డి కాంగ్రెస్ అవుదూడ గుర్తుపై, హస్తం గుర్తుపై ఇందిరా కాంగ్రెస్ నుండి తేఢ లింగయ్యలు పోటీ చేసి ఓడిపోయారు. 1983లో అరిబండి లక్ష్మీనారాయణ సీపీఐ(ఎం)పై కాంగ్రెస్ అభ్యర్థి చకిలం శ్రీనివాసరావు గెలిచారు.నాదెండ్ల భాస్కర్ రావు సంక్షేమంలో ఎన్టీ రామారావు రాజీనామా చేయడంతో 1985 రాష్ట్ర వ్యాప్తంగా మద్యంతర ఎన్నికలు వచ్చాయి.ఆఎన్నికల్లో అరిబండి లక్ష్మీనారాయణ సీపీఐ(ఎం), చెలీనమ్మ కాంగ్రెస్ పై గెలుపొందారు.1989లో లక్ష్మీనారాయణ సీపీఐ(ఎం)పై తిప్పన విజయసింహరెడడ్డి కాంగ్రెస్ గెలుపొందారు.1994లో జూలకంటి రంగారెడ్డి సిపిఎం,కాంగ్రెస్ అభ్యర్థి విజయ సింహరెడడ్డిపై ఘన విజయం సాధించారు.1999 రంగారెడ్డి సీపీఎం పై కాంగ్రెస్ అభ్యర్థి రేపాల శ్రీనివాసరావు గెలిచారు.2004 ఎన్నికల్లో కాంగ్రెస్ తో పుత్తులో భాగంగా జూలకంటి రంగారెడ్డి సీపీఐ(ఎం)కు అవకాశం వచ్చింది. ఈఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి విజయసి ంహరెడ్డి, టీడీపీ నుండి బజి పో రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లు పోటీచేశారు. రంగారెడ్డి తిరిగి ఘనవిజయం సాధించారు. అనంతరం నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా తిరిగి నియోజకవర్గంగా ఏర్పడింది. 2009లో టీడీపీ, సీపీఐ(ఎం), టీఆర్ఎస్, సీపీఐ మహాకూటమి లో భాగంగా ఈ సీటు బీఆర్ఎస్ కేటాయించారు.ఆ ఎన్నికల్లో నేటి మంత్రి జగదీశ్ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేశారు. కాంగ్రెస్ నుండి పోటీ చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతిలో ఓటమిఎాలయ్యారు. అనంతరం 2014 టీఆర్ఎస్ అభ్యర్థి శంకరమ్మ పై, 2018లో శానంపూడి సైదిరెడ్డి పై ఉత్తమ్ కుమార్ రెడ్డి తిరుగులేని విజయం సాధించారు. 2019లో ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంపీగా గెలవడంతో ఎమ్మెల్యే పదవి రాజీనామా చేయడంతో దీంతో ఉపఎన్నికలు వచ్చాయి. ఎన్నికల్లో ఉత్తంకుమార్ రెడ్డి భార్య పద్మావతి కాంగ్రెస్ తరపున, బీఆర్ఎస్ తరపున శానంపూడి సైదిరెడ్డిలు పోటీ చేశారు.ఈ ఎన్నికల్లో 40 వేలకు పైగా మెజార్టీతో సైదిరెడ్డి గెలుపొందారు. హుజూర్నగర్, మిర్యాలగూడ నియోజకవర్గాలగా ఉన్న కాలంలో నేటివరకు 19 సార్లు శాసనసభకు ఎన్నికలు జరిగాయి.8సార్లు కమ్యూనిస్టులు, తొమ్మిది సార్లు కాంగ్రెస్,ఒకసారి ఇండిపెండెంట్, ఒకసారి టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందారు. రెండుసార్లు మీనహా 17 సార్లు కమ్యూనిస్టులు ఈ నియోజకవర్గంలో పోటీ చేశారు. ప్రాంతీయ పార్టీలు తాకిడికి సీపీఐ(ఎం) పార్టీ కొంత వెనుకబడిపోయినా పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల్లోనే మమేకమై పోతున్నారు. రానున్న ఎన్నికల్లో ఈనియోజకవర్గ ప్రజలు ప్రస్తుత మత,ధన రాజకీయాల్లో కొట్టుకుపోకుండా ఉండాలని రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు.

ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులు అవగాహన కలిగి ఉండాలి

- ప్రతిరోజు నివేదికలు పంపించాలి : కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై ఆయా నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, బాధ్యతతో, సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల సంబంధ పనులు ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు నిర్ణీత సమయం ప్రకారం పూర్తి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం కావలసిన మ్యాన్ పవర్‌ను గుర్తించి పిఓ., ఏపిఓ, ఓపిఓలకు, ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని శిక్షణా నోడల్ అధికారిని ఆదేశించారు. అంతేకాక ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయంలోగా ప్రతిరోజు నివేదికలు పంపించాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీకి ప్రత్యేక ప్రణాళిక రూపొందించడమే కాకుండా, సరైన సమయంలో వాటిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పోలింగ్ కేంద్రాలకు పంపించేలా ప్రణాళిక తయారు చేయాలన్నారు. ట్రాన్స్‌ఫోర్ట్ నోడల్ అధికారి ఎన్ని వాహనాల అవసరమో ముందే విశ్లేషణ చేయాలని ఆదేశించారు. స్వీప్ నోడల్ అధికారి ఎన్నికలలో ఓటు వేసే వారి శాతం పెంపొందించే విధంగా ఓటు శాతం పెంచే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. పోలీస్ నోడల్ అధికారులు శాంతిభద్రతలకు సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపడంతో పాటు, ఏఏ ప్రాంతాలలో పోలీస్ ఫోర్సును నియమించాలో ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపే విధంగా ఎంసీసీ నోడల్ అధికారి, అలాగే అభ్యర్థులు ఖరారైన తర్వాత అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన వివరాలు రిపోర్టులను ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి, బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ అధికారి చూడాలని, అదేవిధంగా ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కంప్లైంట్ రిడ్రెస్సల్ అధికారి, వెబ్ కాస్టింగ్, పోలింగ్ సిబ్బంది సంక్షేమం, పిడబ్ల్యుడి ఓటర్లు తదితర అన్ని వివరాలను ఆయా నోడల్ అధికారులు చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే



- క్రార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునేది సీఎం ఒకరే
- స్రంక్షేమ పథకాలలో అర్హులకు ప్రాధాన్యత ఇస్తాం
- నల్లగొండ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బండ నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గంలో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అని నల్లగొండ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, జిల్లా పరిషత్ ఛైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని లక్ష్మీ గార్డెన్‌లో నల్లగొండ మండల పరిధిలో 15 గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమం సాధ్యమైందన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా సమన్వయంతో పనిచేసి రెండోసారి ఎమ్మెల్యేగా కంచర్ల భూపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ఈ ఎన్నికలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు కలిసి కట్టుగా గ్రామాల్లో పని చేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిని అత్యధిక మెజారటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి, నిరంజన్ వలి, సీనియర్ నాయకులు గోలి అమరేందర్‌రెడ్డి, గుండె వెంకటేశ్వర్లు, ఏఎంసీ ఛైర్మెన్ చీర పంకజ్ యాదవ్, మైనం శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మెన్ సుంకరి మల్లేష్‌గౌడ్, సీనియర్ నాయకులు ఎంపీపీ కరీం పాష, పాసింగం రామ్మోహన్, యామ దయాకర్, జమాల్ ఖాద్రీ, మాలే శరణ్యరెడ్డి, బక్క పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి కోసం ఎదురుచూపులు

- టికెట్ కోసం పలువురు పోటీ
- ఢిల్లీలో పిడమర్తి సంప్రదింపులు

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో తెలుసుకునేందుకు నియోజకవర్గ యావత్ కాంగ్రెస్ ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఎవరికి వారే ఫలానా వ్యక్తి వస్తుందట అనే మాటలు చెబుతూ చర్చల్లోకి వెళుతున్నారు.జాబితా ఖరారు అయ్యిందని కొందరు, ఇంకా పూర్తి కాలేదని మరికొందరు, సర్వేల ఆధారంగా అభ్యర్థి ఖరారని మరికొందరు, ముఖ్య నాయకులు చెప్పిన వారికే టికెట్ అని మరికొందరు, ఇలా నియోజకవర్గ ప్రజలను అయోమయంలోకి గురి చేస్తున్నారు.ఏది ఏమైనా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే వారికి టికెట్ ఇస్తే బాగుంటుందని నియోజకవర్గ ప్రజల అభిప్రాయం. గతంలో రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయిన అద్దంకి దయాకర్ సీటు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు సమాచారం.సీటుతో వస్తాడు ఓడిపోగానే వెళ్తాడు నియోజకవర్గ ప్రజల అవసరాలను ఎన్నడూ పట్టించుకోలేదనే అపవాదు అద్దంకి కి ఉంది.ఎవరికి వచ్చినా ఏం లేదు అద్దంకికి మాత్రం టికెట్ వద్దు అనే కోణంలో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు.ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వర్గానికి చెందిన పిడమర్తి రవి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిల ఆశీస్సులతో బరిలోకి దిగనున్నట్లు నియోజకవర్గ ప్రజల మాట. తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థివిభాగం జేఏసీ నాయకులుగా, మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా పొంగులేటితో పాటు స్థానిక నాయకుల అండదండలు పిడమర్తి రవికి కలిసి వచ్చే అవకాశంగా భావిస్తున్నారు. కాంగ్రెస్ జాబితా విడుదల చేసే వరకు అభ్యర్థి ఎవరనే ఉత్కంఠ తప్పదు. మొదటి విడతలో తుంగతుర్తి అభ్యర్థి పేరు ఉండకపోవచ్చనేది పలువురి మాట.ఏది ఏమైనా జాబితా వచ్చేవరకు వేచి చూడాల్సిందే.



కాంగ్రెస్‌లో చేరికలు

చిట్యాల :చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, వారి వెంట మూడు వందల మంది అనుచరులకు శనివారం వెలిమినేడు గ్రామంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ ఛైర్మెన్ బొంతల అంజిరెడ్డి, శిశుపాల్‌రెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసింహ, పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు ఏనుగు పద్మరెడ్డి, అంతటి రాజుగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్తయ్య, ప్యాక్స్ డైరెక్టర్లు, పాల సంఘం డైరెక్టర్‌లు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు సమిష్టిగా కృషి చేయండి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు పార్టీ శ్రేణులంతా సమిష్టిగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. శనివారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నకిరేకల్ పట్టణ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల బూత్ కమిటీ సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులు ప్రతి ఇంటికి వెళ్ళి సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని కోరారు. తెలంగాణలో గెలిచేది బీఆర్ఎస్ పార్టీ అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ సోమ యాదగిరి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణ మూర్తి, నడికుడి వెంకటేశ్వర్లు, కొండ జానయ్యగౌడ్, సామ శ్రీనివాస్‌రెడ్డి రాచకొండ వెంకన్న, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ, 20వ వార్డులకు చెందిన చెనగాని యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో తండు రాములు, గుండు సైదులు, చనాగాని వెంకన్న, కర్నాటి రమేష్, తండు వెంకటేష్, తండు సాయి, చెనగాని రమేష్, కాటయ్య, జయసుధ, స్వరాజ్యం, వీరమ్మ, రాములమ్మ సుజాత, సైదమ్మ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే కాకముందుకే వేల ఎకరాలు సంపాదించావు



- ఎమ్మెల్యే అయితే ఇంకా ఎంత దోచుకుంటావ్, అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తే ఇంకెంత దోచుకుంటావు
- బీఆర్ ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కవిడే మహేందర్

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

ఎమ్మెల్యే కాకముందుకే వేల ఎకరాలు సంపాదించావు, ఎమ్మెల్యే అయితే ఎంత దోచుకుంటావ్, అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తే ఇంకెంత దోచుకుంటావు అని బీర్ల ఐలయ్యను బీఆర్ ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కవిడే మహేందర్ విమర్శించారు. శనివారం, యాదగిరిగుట్ట మండలంలోని బాహు పేట గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పీఏసీఎస్ ఛైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని అన్నారు. బీర్ల ఐలయ్యను ఓడించడానికి కాంగ్రెస్ పార్టీ వాళ్లే మండలానికి ఒకరు ఉన్నారని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, గొంగిడి మహేందర్ రెడ్డిలు ఆలేరు నియోజకవర్గంలో నిర్విరామంగ కష్టపడుతూ ఆలేరు ప్రజలకు సేవలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అరే శ్రీనివాస్ గౌడ్ , బాహుపేట కాలనీ పాల సంఘం ఛైర్మెన్ పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు అరే ప్రశాంత్ గౌడ్, బాహుపేట గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు అరే రాజు గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, కాచారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, ఆత్మ కమిటీ ఛైర్మన్ జల్లీ నర్సింహులు, సత్తిబాబు, శ్రీశైలం, బీబీనగర్ లక్ష్మణ్, గీసా బాబు, ఎండి ముజీఫ్, పంజాల జనార్ధన్, సురేష్, బోల్లేపల్లి నాగరాజు,కరుణాకర్, పులపాక ప్రసాద్, విజయ్, మోటే నాగరాజు, కుండే శ్రవణ్, పాండు, గీషా సుధాకర్,సుంచు శంకరయ్య, ఏమ్మా భాస్కర్ మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



మహీంద్రా సీడ్స్ ఆధ్వర్యంలో రైతు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల పరిధిలోని కల్వలపాలెం గ్రామంలో స్థానిక రైతు సతీష్ వ్యవసాయ క్షేత్రాన్ని మహీంద్రా సీడ్స్ వారి ఆధ్వర్యంలో శనివారం ఇతర రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా సీడ్స్ అర్అండ్‌డీ సెంటర్ గురించి, రాబోయే సరికొత్త వరి వంగడాల గురించి వివరించి, అదే విధంగా సన్నరకం వరి ఐన ఎమ్‌పీఆర్ 505 అనే రకము గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా సీడ్స్ జోనల్ మేనేజర్ చైతన్య, టెరిటోరి మేనేజర్ అనిల్, సేల్స్ ఆఫీసర్ సురేందర్, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బాలరాజు మరియు పవన్ పాటు స్థానిక డిస్ట్రిబ్యూటర్స్ సూర్య ఆగ్రో ట్రేడర్స్ సూర్యాపేట, పద్మ సీడ్స్ మిర్యాలగూడతో పాటు రైతులందరు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ తనిఖీ



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈవీఎం గోడౌన్‌ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ శనివారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్‌లో గల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా గోడౌన్ సీల్‌ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళీ ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని అధికారులకు, సెక్యూరిటీ గార్డ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, ఆర్డీఓ రవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సీపీఐ(ఎం) నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి పిచ్చయ్య, బీజేపీ నుండి పీ.లింగస్వామి, బీఎస్పీ నుండి వీ.యాదగిరి, టీడీపీ నుండి కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, ఎంఐఎం నుండి షేక్ మెయిన్, కాంగ్రెస్ నుండి అశోక్, ఎన్నికల విభాగం సూపరింటెంట్ కృష్ణమూర్తి, ఎన్నికల డీటీ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ సెంటర్ సందర్శించిన కలెక్టర్

అనిశెట్టి దుప్పలపల్లిలోని గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ పరిశీలించారు. గోదాంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఆరు నియోజక వర్గాలకు సంబంధించి కౌంటింగ్‌కు కౌంటింగ్ రూంలు, స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు సంబంధించి అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్, ఆర్డీఓ రవి, పీఆర్ఎస్ఈ తిరుపతయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసులు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల డీఎం నాగేశ్వరరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పీ. నర్సిరెడ్డి, పిచ్చయ్య, పి.లింగస్వామి, యాద గిరి, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



యాదవసంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

ఇటీవల ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన చీమల కుమార్ యాదవ్ కుటుంబాన్ని తిరుమలగిరి పట్టణ యాదవ సంఘం అధ్వర్యంలో పరామర్శించి వారి కుటుంబానికి రూ.35 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదవసంఘం అధ్యక్షులు పయ్యావుల వెంకన్న, కడెంమల్లయ్య, గాదరబోయిన నగేష్‌యాదవ్, పనికెరయాదగిరి, చిలుకల లింగయ్య, ఏనుగుల నాగన్న, డైరెక్టర్ వేల్పుల లింగయ్య, గాదరబోయినలింగయ్య, జక్కుల రమేష్, బేతు ఎర్రయ్య, గాదరబోయిన సాంబయ్య, గాదరబోయినఉప్పలయ్య, కంబాలరాములు, గాదరబోయిన వీరేష్, బేతు చిన్నలింగయ్య, గాదరబోయిన లింగయ్య, పులిగిల్ల అంజయ్య, పల్లె వెంకన్న, చిన్నబోయిన మల్లయ్య, గైగుళ్ళ కొండయ్య, బొబ్బలి సుధాకర్, కొమ్ము మధు,బొబ్బలి అవిలయ్య, బొబ్బలి నాగన్న, బేతు లింగయ్య, పులిగిల్ల శ్యామ్, వేల్పుల కిరణ్, వంగూరు యాదగిరి, మొరి సాగర్, మేరుగు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు ఘనసన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ సభ్యులు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీని అభినందించి, కమిటీ లెటర్ ప్యాడ్ ప్రారంభించారు. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో క్షేమంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీపీ.డానియల్,అధ్యక్షులు మందులబాబురావు,చైర్మెన్ కిలోతుచంద్రశేఖర్,ఎలక్షన్‌కమిటీ చైర్మెన్ జి.స్వామిదాసు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.సైమన్,ప్రధాన కార్యదర్శిజి.రమేశ్, సీమోను, ఇశ్రాయేలు,ప్రభుదాసు, డేవిడ్, జయరాజు, అశోక్, డానియల్ తదితరులు పాల్గొన్నారు.


మద్దిరాలలో..


పెన్‌పహాడ్‌లో..

ఘనంగా ఎంగిలి బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి,ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందని ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్ అన్నారు.బతుకమ్మ పండుగ ప్రారంభం (ఎంగిలిపూల బతుకమ్మ)సందర్భంగా ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా జరుపుకుంటూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా గౌరవిస్తుందని చెప్పారు.

కోదాడరూరల్ : తెలంగాణ సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రత్యేకంగా నిలుస్తుందని శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆ పాఠశాలలో విద్యార్థులు మహిళ ఉపాధ్యాయులు కలిసి పండుగగా బతుకమ్మ లాడారు.'ఒక్కొక్క పువ్వేసి చందమామ ఒక జాము ఆయ చందమామ' అంటూ


నాగారంలో..


కోదాడలో...

పాటలు పాడుతూ బతుకమ్మలు ఆడారు.ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఈ పండుగ నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు జ్యోతి,ఉమా, రెహనా, శిరీష, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

సనా ఇంజనీరింగ్ కళాశాలలో... పట్టణంలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబురాలను విద్యార్థులు ఆటాపాటలతో ఆడారు.ఈ కార్యక్రమంలో ఆ కళాశాల చైర్మెన్ ఎండి నజీరుద్దీన్, ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్‌ఎస్ నాగప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దిరాల: తెలంగాణ సంప్రదాయ పండుగలలో బతకమ్మ పండగ ప్రధానమైనదిగా చెప్పుకోవచ్చు.బతకమ్మ పండగ వరసగా తొమ్మిది రోజులు జరుపుకుటారు.ఈ పండగను మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు ఘనంగా జరుపుకున్నారు.

పెన్‌పహాడ్ : మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు.మండలంలోని దుపహాడ్ గ్రామంలో ఘనంగా బతుకమ్మలను మేళతాళాలతో ఊరేగింపుగా శ్రీ సీతారామచంద్ర దేవాలయం ముందు బతుకమ్మలు ఆడారు.ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మహిళలు గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ఎంగిలిపు బతుకమ్మ వేడుకలను పురస్కరించుకున్నారు ఈ సందర్భంగా మహిళలు రకరకాల పూలతో బతుకమ్మను అలంకరించుకున్నారు అనంతరం నృత్యాలు చేశారు ఈ కార్యక్రమంలో మహిళలు మామిడి ధనలక్ష్మి, మహేశ్వరి, అనిత,పద్మ, నాగమణి, కమలమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: దసరా ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున బతుకమ్మ సంబరాలు ఎంగిలిపూవుతో ఆటపాటలతో అత్యంత వైభవంగా అలంకరించిన బతుకమ్మలను మండలంలోని మండల పరిధిలో గ్రామాల్లో మహిళలు నిర్వహించుకున్నారు.కుంచెమర్తి గ్రామంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీ నర్సయ్యయాదవ్ బతుకమ్మ సంబురాలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.
పాల్గొన్నారు.

నూతనకల్: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ప్రజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికలు, మహిళలు రంగురంగుల పువ్వులను కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరీమాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలలో ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

మోతె: ప్రకృతిలో లభించే పుష్పాలను సేకరించి మహిళలు మండలకేంద్రంలో వివిధ గ్రామాలతో పాటు రాఘవపురం ఎక్స్‌రోడ్డులో ఘనంగా ఎంగిలి బతుకమ్మలను అలంకరించారు.చుట్టుకుంట చెరువు పక్కన మహిళ వివిధ ఆటాపాటలు ఆడి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మామిడి ఎల్లమ్మ,వై.అరుణమ్మ, బయ్యా లక్ష్మీబాయి, కారింగుల కవిత, కోలమల్లమ్మ,కోల ఉమా, బత్తిని శ్యామల, పిల్లలు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి చిహ్నమైన ఆడపడుచుల బతుకమ్మ పండుగను తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో, మండలంలోని గ్రామ గ్రామాన రంగరంగా వైభవంగా సంబురాలు ప్రారంభమయ్యాయి.మొదటి రోజు ఎంగిలి పువ్వు బతుకమ్మతో మహిళలు సంబురంగా జరుపుకునే పూల జాతర మొదలయ్యింది. తంగేడు పూల ముచ్చట్లు...గునుగు పూల సంబరాల మధ్య.. ఎంగిలి పూల బతుకమ్మతో వేడుకలు ప్రారంభమయ్యాయి. చిన్న బతుకమ్మలతో మొదలై... నవమి రోజున సద్దుల బతుకమ్మతో వేడుకలు ముగియనున్నాయి.సంవత్సరం పొడవునా ఎన్ని పండగలు వచ్చినా... బతుకమ్మ పండుగ ప్రత్యేకత వేరుగా ఉంటుందని మహిళలు అంటున్నారు తంగేడు గునుగు పూల సేకరణకు పల్లెల్లో మహిళలు ఉత్సాహంగా కదిలారు. బతుకమ్మ ఆట పాటలతో రంగురంగులపూలు అన్నీ సేకరించారు. పూల జాతరను అట్టహాసంగా నిర్వహించేందుకు రెడీ అయ్యారు.తిరుమలగిరి పెద్ద చెరువులో ఎర్రగుంటలో మహిళలు భారీగా బతుకమ్మ ఆటాపాటలతో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో ఆడుతూ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ఈ మేరకు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని నాలుగవ వార్డు కొమ్మినేని కాలనీలో బతుకమ్మ వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య పాల్గొని బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. అంతకుముందు తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్‌తో పాటు తిరుమలగిరి మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, వడమాదేవి, గుండా ఈశ్వరయ్య, జిల్లా ఎస్సీ ఎస్టీ సెల్ మానిటరింగ్ సభ్యులు కందుకూరు లక్ష్మయ్య, గజ్జి ఉపేందర్ తదితరులు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

నేరేడుచర్ల : మండలవ్యాప్తంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. నేరేడుచర్ల మండలకేంద్రంతో పాటు మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో మహిళలు తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంస్కృతికి ప్రతీకమైన బతుకమ్మని ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభించారు. నేరేడుచర్ల లోని విద్యానగర్ రామాలయం వద్ద బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని మహిళలు పెద్దఎత్తున పాల్గొని బతుకమ్మ పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రణపంగ నాగయ్య, నీలా రామ్మూర్తి, వార్డు సభ్యులు పర్యవేక్షించారు.


అర్వపల్లిలో...


నేరేడుచర్లలో..


తిరుమలగిరిలో..


మోతెలో...


నూతనకల్‌లో..




తిరుమలగిరిలో..


తుంగతుర్తిలో..